జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 170 విశాఖపట్నం | ఆదివారం 06 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00



# రెండేళ్లలో నాసిన్ అకాడమీ పూర్తి..

## అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం: నిర్మలా సీతారామన్

అనంతపురం, : నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ నార్కోటిక్స్ (నాసిన్) అకాడమీని 2024 సంవత్సరం నాటికి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పూర్తి చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా, గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామం వద్ద నాసిన్ అకాడమీ పనులకు భూమి పూజ చేసే కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, నాసిన్ అకాడమీ నిర్మాణం కోసం మొదటి దశలో 729 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తామని, ఇందుకోసం ఇప్పటికే నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో నాసిన్ అకాడమీని ఏర్పాటు- చేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ హామీ ఇచ్చారని, అందులో భాగంగా 2014 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే జిల్లాలోని పాల సముద్రం వద్ద నాసిన్ అకాడమీని ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారన్నారు. అనంతరం 2015 ఏప్రిల్ నెలలో అప్పటి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ- నాసిన్ అకాడమీ ఏర్పాటు-కు శిలాఫలకం ఆవిష్కరణ చేశారన్నారు. ఈ మధ్య కాలంలో అకాడమికి సంబంధించి ఇచ్చిన భూమి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించడం, పొలాలు ఇచ్చిన రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారం అందించడం జరిగిందని, ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఐఏఎస్ అధికారులకు ఉత్తరాఖండ్‌లోని మస్సూరిలో, ఐపిఎస్ అధికారులకు హైదరాబాదులోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ఏ విధంగా అయితే శిక్షణ ఇస్తారో అదే విధంగా అనంతపురం (మిగతా 2లో..)

## ఆదిలోనే హంసపాదు

### అనంతపురంలో ప్రోటోకాల్ రగడ..

కాబోయే ఐఆర్ఎస్ అధికారుల శిక్షణా కేంద్రం నాసిన్ శంఖుస్థాపన కార్యక్రమం- ఆదిలోనే హంస పాదు. ఈ జాతీయ స్థాయి నైపుణ్య సంస్థ ఇక్కడ మొదలు పెట్టీపెట్టక ముందే.. వైసీపీ నాయకుల మధ్య లుకలుకలు. ప్రొటోకాల్ పోరాటాలు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అనంతపురం జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమీ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా ప్రొటోకాల్ వివాదం రాజుకుంది. కేంద్ర అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీ గోరంట్ల మాధవ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ (మిగతా 2లో..)

## కోటి సభ్యత్వ నమోదు చేరువలో (పార్స్) పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి.... పార్స్ నేషనల్ కన్వీనర్




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :పార్స్ సభ్యత్వ నమోదు ప్రక్రియ నూతన ఒరవడితో దూసుకుపోతుంది. రాజకీయ అవగాహన ఉన్న ప్రతీ కమిటీలో ప్రెసిడెంట్ కానీ,సెక్రటరీ కానీ తమ కుటుంబ సభ్యులను సభ్యులుగా నామినేట్ చేస్తే,ఉదాహరణగా ఏడు కులాల వారితోనే ప్రతీ కులం లో ప్రతీ కుటుంబానికి సంబంధించి నలుగురితో సభ్యత్వం జరిగినా కోట్లల్లో సభ్యత్వాలు జరుగుతాయని అంచనాతో సభ్యత్వం ప్రక్రియ వేగవంతమైందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీవారి సేవలో సీజేఐ ఎన్వీ రమణ



తిరుమల: శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ శనివారం తిరుమలకు చేరుకున్నారు. సాయంత్రం పద్మావతి అతిథి గృహం వద్దకు చేరిన ఆయనకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, ఈవో డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, అదనపు ఈవో ఏవీ ధర్మారెడ్డి తదితర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ శ్రీ పద్మావతి అతిథి గృహంలో టీటీడీ ఏర్పాటు చేసిన 15రకాల పంచగవ్య ఉత్పత్తులు, టీటీడీ, వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డ్రై ఫ్లవర్ టెక్నాలజితో ఆకర్షణీయంగా తయారుచేసిన శ్రీవారి ఫోటోలు, కీ చైన్లు, పేపర్ వెయిట్లతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. అంతకు ముందు జస్టిస్ ఎన్వీ రమణ అలిపిరి వద్ద గల సప్త గో ప్రదక్షిణశాలను సందర్శించారు. అక్కడి వేణుగోపాల స్వామి సేవలో పాల్గొని గో తులాభారం చెల్లించారు.

## మారిన టిడిపి వ్యూహాం




అమరావతి: టీడీపీ వ్యూహం మార్చింది. అధికార పక్షంతో ఎదురుదాడికి రెడీ అయ్యింది. మరింత స్పీడ్ పెంచి కార్యకర్తల్లో జోష్ నింపాలని డిసైడ్ అయ్యింది. ఈ మేరకు వర్చువల్‌గా జరిగిన టీడీఎల్పీ సమావేశంలో అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు పార్టీ ఎమ్మెల్యేలు హాజరు కావాలని టీడీపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ అధినేత చంద్రబాబు మాత్రం సమావేశాలకు దూరంగా ఉండనున్నారు. తన కుటుంబంపై వ్యక్తిగత దూషణ చేశారని ఆరోపిస్తూ.. మళ్లీ అధికారం చేపట్టేవరకు అసెంబ్లీకి రానని చంద్రబాబు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఈనెల 7 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఆర్థిక మంత్రి బుగ్గన ఈ నెల11న శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రంలో నెలకొన్న అన్ని సమస్యలను చట్టసభల్లో లేవనెత్తుతామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీఎల్పీ నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. చట్టసభలకు హాజరుకావాలని టీడీఎల్పీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. (మిగతా 2లో..)

## అసెంబ్లీ సమావేశాల్లో ఆ మూడు అంశాలను లేవనెత్తుతాం..:అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో నెలకొన్న అన్ని సమస్యలను చట్ట సభల్లో ప్రస్తావనకు తీసుకొస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని టీడీఎల్పీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. వైకాపా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో ముందుకెళ్తోందని అచ్చెన్న వెల్లడించారు. వైసీపీ తప్పుడు విధానాలను ఎండగట్టాలనే లక్ష్యంతో అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. అమరావతి, (మిగతా 2లో..)

## ఉక్రెయిన్‌లో ప్రధాన నగరాలన్నీ దిగ్భంధించిన రష్యా



ఉక్రెయిన్ : ఉక్రెయిన్ రష్యా, ఉక్రెయిన్ మధ్య వరుసగా తొమ్మిదో రోజు కూడా శుక్రవారం భీకర యుద్ధం జరిగింది. ఉక్రెయిన్ లోని పలు సిటీలపై రష్యా బాంబుల వర్షం కురిపించింది. రాజధాని కీవ్ సిటీతో సహా చెర్నిహివ్, ఖార్కివ్, ఖేర్సన్, మైకోలైవ్ నగరాలపై దాడులు తీవ్రం చేసింది. కీవ్ లోకి రష్యన్ బలగాలు ఎంటర్ కాకుండా ఉక్రెయిన్ సోల్జర్లు, వాలంటీర్లు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో శుక్రవారం కూడా రష్యన్ బలగాలు సిటీలోని ఇండ్లు, బిల్డింగులపై బాంబుదాడులు చేశాయి. ఉత్తరాదిన ఉన్న చెర్నిహివ్ సిటీపై తెల్లవారుజామున క్లస్టర్ బాంబును ప్రయోగించింది. ఇదే సిటీపై గురువారం ప్రయోగించిన క్లస్టర్ బాంబు వల్ల 47 మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మరియూపోల్ సిటీపైనా రష్యా దాడులు కొనసాగించింది. జపోరిజియా అణువిద్యుత్ కేంద్రాన్నీ రష్యన్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఉక్రెయిన్ పై పూర్తిస్థాయి విజయం సాధించేదాకా యుద్ధం కొనసాగించాలని రష్యా ప్రెసిడెంట్ పుతిన్ గురువారం నిర్ణయించడంతో రష్యన్ బలగాలు దాడులు పెంచాయి. ప్రధానంగా ఖేర్సన్ కు దగ్గరగా ఉన్న మైకోలైవ్ సిటీ నుంచి ఒడెస్సా సిటీకి రోడ్డు మార్గాన్ని బ్లాక్ చేయాలన్న ఉద్దేశంతో రష్యన్ సోల్జర్లు విరుచుకుపడ్డారు. అలాగే డాన్ బాస్ ఏరియాలోని ఉక్రెయిన్ సోల్జర్లను ఇతర ప్రాంతాలతో కట్ ఆఫ్ చేసేలా.. మరియూపోల్ సిటీపైనా రష్యా బాంబుల వర్షం కురిపించింది. (మిగతా 2లో..)

## విజయవంతంగా బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష




భారత నౌకాదళం అధునాతన వెర్షన్ బ్రహ్మోస్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్ష సమయంలో.. క్షిపణి ఖచ్చితమైన లక్ష్యాన్ని చేధించింది.ఇది బ్రహ్మోస్ క్షిపణికి ఆధునిక వెర్షన్.అందులో పలు అప్‌డేట్‌లు వచ్చాయి. ఈ విజయవంతమైన పరీక్ష స్వావలంబన భారత మిషన్ విజయానికి ఒక మైలురాయిగా పరిగణించబడుతుంది. సముద్రం నుంచి దూరంగా భూమిపై ఉన్న లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యాన్ని ఈ పరీక్షల ద్వారా తెలుసుకున్నట్లు నౌకాదళం వర్గాలు తెలిపాయి.బ్రహ్మోస్ క్షిపణితోపాటు దీనిని పరీక్షించిన ఐఎన్ఎస్ చెన్నై యుద్ధ నౌక, రెండూ కూడా దేశీయంగా నిర్మించినవేనని భారత నౌకాదళం తెలిపింది. భారతీయ క్షిపణి అభివృద్ధి, నౌకా నిర్మాణ సామర్థ్యానికి ఇవి ప్రతీకలని చెప్పింది.ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇన్ ఇండియా ప్రయత్నాలు, సహకారాలను ఇలాంటివి మరింత బలోపేతం చేస్తాయని చెప్పింది.

## మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నాం: బొత్స



విజయనగరం: మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని మంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. టీడీపీ నేతలు తమకు ప్రామాణికం కాదన్నారు. మూడు రాజధానుల నిర్మాణం తమ పార్టీ విధానమని ప్రకటించారు. జిల్లాల పునర్విభజనపై వచ్చిన వినతులను కమిటీ పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఉగాదికి కొత్త జిల్లాల నుంచి పాలన ప్రారంభమవుతుందని బొత్స సత్యనారాయణ ప్రకటించారు.



# మారిన టిడిపి వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై పోరాడుతామన్నారు. మరోవైపు అమరావతి, పోలవరం విషయంలో టిడిపి వైసిపి మధ్య డైలాగ్ వార్ కంటిన్యూ అవుతోంది. కోర్టు తీర్పు తర్వాతైన ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలన్నారు చంద్రబాబు. దీనికి కౌంటర్లు ఇచ్చారువైసిపి నేతలు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మరో 2 ఏళ్లయితే చంద్రబాబు అండ్ కో ఈ రాష్ట్రం వదిలి పారిపోతుందని విమర్శించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఆ మూడు అంశాలను లేవనెత్తుతాం..

పోలవరం, వివేకా హత్య వంటి ప్రధాన అంశాలను అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు. కోర్టు ఎన్ని మొట్టికాయలు వేసినా వైసీపీ కి బుద్ధి రావడం లేదన్నారు. టీడీపీ తీసుకున్న నిర్ణయం సరైనదని కోర్టులో తేలిందన్న అచ్చెన్న.. మళ్లీ మూడు రాజధానులు తీసుకొస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. మూడు సంవత్సరాల్లో అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. ఈసారి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని, తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టు ఎన్ని మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావట్లేదని, జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఇంత వరకు అమలు చేయలేదని మండిపడ్డారు.

## ఉక్రెయిన్‌లో ప్రధాన నగరాలన్నీ దిగ్బంధించిన రష్యా

(మొదటి పేజీ తరువాయి)

అజోవ్ సముద్రం వద్ద ఉన్న పోర్ట్ పట్టణం మరియూపోల్ ను చుట్టుముట్టి బాంబుదాడులు చేస్తుండటంతో సిటీలో కరెంట్ సప్లై ఆగిపోయి చీకట్లు అలుముకున్నాయి. సిటీకి నీటి సరఫరా కూడా నిలిచిపోయింది.

**10 వేల మంది రష్యా సైనికులు మృతి: ఉక్రెయిన్**

తమ దేశంపై దాడులకు పాల్పడుతున్న రష్యన్ ఆర్మీకి చెందిన 10 వేల మంది రష్యన్ సైనికులు తమ సైనికుల ఎదురు దాడిలో మరణించినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. అదేవిధంగా భారీగా ఆయుధాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. 105 ఆర్టిలరీ వ్యవస్థలు, 50 మల్టీపుల్ లాంచ్ రాకెట్ సిస్టమ్‌లు, 39 యుద్ధ విమానాలు, 269 ట్యాంకులు, 40 హెలికాప్టర్లు, 945 సాయుధ పోరాట వాహనాలు, ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

**రష్యాపై సింగపూర్ ఆంక్షలు**

ఉక్రెయిన్ పై రష్యా సైనికచర్యను ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. పుతిన్ తీరును విమర్శిస్తూ ఇప్పటికే పలు దేశాలు రష్యాపై ఆంక్షలు విధిస్తున్నాయి. ఈ కోవలోకి తాజాగా సింగపూర్ చేరింది. రష్యన్ సెంట్రల్ బ్యాంకుతోపాటు ఆ దేశానికి చెందిన మరికొన్ని బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలపై పరిమితి విధిస్తామని సింగపూర్ విదేశాంగ శాఖ మంత్రిత్వ శాఖ తెలిపింది. రష్యా ఎగుమతుల పైనా నియంత్రణ విధిస్తామని ప్రకటించింది. అలాగే యుద్ధంలో ఉపయోగించే ఆయుధాలు, ప్రమాదకరమైన సైబర్ కార్యకలాపాలకు వినియోగించే వస్తువులను ఇకపై రష్యాకు ఎగుమతి చేయబోమని సింగపూర్ స్పష్టం చేసింది. వాటిపై తాత్కాలికంగా నిషేధం విధిస్తున్నామని తేల్చిచెప్పింది. సైనికులు ఉపయోగించే వస్తువులు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్లతోపాటు రష్యాకు తాము పంపే పలు దిగుమతులపై బ్యాన్ వేస్తున్నామని పేర్కొంది. దీంతో గతంలో సింగపూర్, రష్యా చేసుకున్న పరస్పర ఒప్పందాలకు ఇప్పుడు బ్రేక్ పడింది.

**తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటించిన రష్యా**

ఉక్రెయిన్‌లో దాడులకు దిగుతున్న రష్యా తాజాగా కాల్పుల విరమణ ప్రకటించింది. దీంతో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. భారత కాలమానం ప్రకారం.. ఈరోజు ఉదయం 11.30 గంటలకు కాల్పులను ఆపేసినట్లు రష్యా వెల్లడించింది. ఐదున్నర గంటల పాటు ఎలాంటి దాడులు జరపమని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌లో ఉన్న విదేశీయులను తరలించడంతో పాటు దేశ పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ విరామం ప్రకటించినట్లు వెల్లడించింది.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం తప్పనిసరి

**హెచ్.ఆర్.సి.ఐ. సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లా బాషా**



ఒంగోలు : పర్యా వరణ పరిరక్షణకు మొక్కలపెంపకం తప్పనిసరి అని, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా (హెచ్ఆర్ సిఐ) సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లా బాషా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్ ఆర్ సి ఐ) ఆధ్వర్యంలో , ఒంగోలు నగరంలోని కరవది వెంకటేశ్వరరావు లైన్లోగల, విశ్వ సేవిక ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమంలో, వృద్ధుల కోసం, టేబుల్ ఫ్యాన్ బహూకరించి, వృద్ధ మహిళలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లా బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని, మొక్కలను నాటి మాట్లాడుతూ, సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, స్వఛ్ఛందంగా ముందుకువచ్చి, చెట్లను పెంచవల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావించి, మన ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటి చెట్లను పెంచి, స్వఛ్ఛమైన గాలిని పీల్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని కోరారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మానసిక రుగ్మతలకు లోనైన అభాగ్యులకు, అండగా నిలవడమే కాకుండా, సమాజ సేవలో ముందుండి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే, హ్యూమన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముఖ్య కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కోసం, ఆరోగ్యకరమైన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ మన్నెం ఉషా, తదితర హెచ్ ఆర్ సి ఐ. టీమ్ పాల్గొన్నారు.

# పార్స్ తాడికొండ మండల అధ్యక్షులుగా దార ఆదాం



మార్చి 05 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) గుంటూరు జిల్లా తాడికొండ మండల అధ్యక్షులుగా దార ఆదాం నియమితులయ్యారు. ఈ మేరకు కటికల రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్, తాడికొండ మండల అధ్యక్షులుగా దార ఆదాం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దార ఆదాం, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దార ఆదాంకు సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

# పార్స్ అమరావతి మండల అధ్యక్షులుగా కే. నాగేశ్వరావు



మార్చి 05 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) గుంటూరు జిల్లా అమరావతి మండల అధ్యక్షులుగా కే. నాగేశ్వరావు నియమితులయ్యారు. ఈ మేరకు కటికల రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్, అమరావతి మండల అధ్యక్షులుగా కే. నాగేశ్వరావు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కే. నాగేశ్వరావు, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కే. నాగేశ్వరావును సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన నాయకులు గుర్రం జాషువా

**టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు...**



నరసరావుపేట...ప్రజాపాలన : నవ సమాజం నిర్మాణం కోసం ఎంతో కృషి చేసిన నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని నరసరావుపేట పార్లమెంటు అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం నరసరావుపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా దీక్ష లో జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బ్రహ్మయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నరసరావుపేట పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రభుత్వానికి కోరుతున్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్షకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్ష విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నరసరావుపేట పల్నాడు జిల్లాను గుర్రం జాషువా పేరుపెట్టాలని లెటర్ పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా కిరణ్ , మహిళా నాయకురాలు జాహ్నవి, ఉదయ్ శ్రీ ఎమ్మార్పీఎస్ నాయకులు కనుమూరి కోటేశ్వరరావు, ఆనంద్, నాగరాజు ,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఐ-టిడిపి కార్యవర్గ సభ్యుల ప్రమాణ మహోత్సవం



చిలకలూరిపేట:(ప్రజా పాలన) మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఐ-టిడిపి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు , టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , ఐ-టిడిపి రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయ్ ల సమక్షంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ, వార్డు ల ఐ-టిడిపి కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఐ-టిడిపి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, తమకు ఐ-టిడిపి కమిటీలో అవకాశం కల్పించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం అంకితభావంతో శ్రమిస్తామని,నారా చంద్రబాబు నాయుడుకి, కింజరాపు అచ్చెన్నాయుడుకి, నారా లోకేష్ కి, చింతకాయల విజయ్ కు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాల యంలో శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సంధర్భంగా శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ జెండా పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివంగత నేత, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# రెండేళ్లలో నాసిన్ అకాడమీ పూర్తి..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని పాల సముద్రం వద్ద ఏర్పాటు- చేసిన నాసిన్ అకాడమీలో ప్రొబేషనరి ఐఆర్ఎస్ అధికారులకు ప్రపంచస్థాయి ప్రమాణాలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అకాడమీలో 2023 సెప్టెంబర్ నుంచి ప్రొబేషనరి ఐఆర్ఎస్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం 2024 నాటికి పూర్తి స్థాయిలో నాసిన్ ఆకాడమీని పూర్తి చేస్తామన్నారు. ఈ ఆకాడమికి భూములిచ్చిన రెండు గ్రామాల రైతులకు కేంద్ర మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అకాడమీని పూర్తి చేసేందుకు ఎలాంటి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అకాడమీ వల్ల హిందూపురం, పాలసముద్రం ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. నాసిన్ అకాడమీ ఏర్పాటు-కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని, ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్‌కి ఎటు-వంటి లోపం లేకుండా అన్ని రకాల సహకారం అందిస్తాం**

.కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎటు-వంటి లోపం లేకుండా అన్ని రకాల సహకారం అందిస్తామని, నాసిన్ అకాడమీ ఏర్పాటు- ఇందుకు ఒక ఉదాహరణ అని కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఇతర మంత్రులు ఢిల్లీకి ఎప్పుడు వచ్చినా వారిని ప్రధాని కలుస్తారని, ఒక తండ్రి లాంటి అపెక్షన్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని ప్రధాని పలకరిస్తారన్నారు. రాష్ట్రానికి ఎటు-వంటి లోపం లేకుండా అన్ని రకాల సహకారం అందిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు. అంతకుముందు కేంద్ర మంత్రి నాసిన్ అకాడమీ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఇతర ప్రముఖులకు మెమెంటోలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేకంగా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ సెక్రటరీ తరుణ్ బజాజ్, సిబిఐసి ఛైర్మన్ వివేక్ జోహ్రీ, సిబిఐసి మెంబర్ సుంగిత శర్మ, నాసిన్ డిజి ఎస్ఆర్. బరూహ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలోనే హంసపాదు**

కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. ఆహ్వాన పత్రికలో తన పేరు లేదని వాపోయారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. నాసిన్ అంటే నేషనల్ అకాడెమీ ఫర్ కస్టమ్స్ అండ్ ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్. దీన్నే షార్ట్ గా పిలిస్తే నాసిన్ అంటారు. ఈ జాతీయ సంస్థను ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపూర్ నియోజకవర్గంలోని పాలసముద్రంలో స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమీ పనుల శంకుస్థాపనకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విచ్చేశారు. అయితే, ఆహ్వాన పత్రికలో స్థానిక పార్లమెంటు సభ్యులు గోరంట్ మాధవ్ తన పేరు లేదంటూ రచ్చకు దిగారు. కేంద్ర అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూపూర్ లో స్థాపించనున్న ఈ నేషనల్ లెవల్ ఇన్‌స్టిట్యూషన్ కి ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించక పోవడంతో మాకు తీరని అన్యాయం జరిగిందని. తీవ్ర నిరసన గళం వినిపించారు. ప్రజాస్వామ్యంలో పాలకులు నియంతృత్వంతో పోవద్దని సూచించారు.

## సెయింట్ ఆన్స్ లో పాలిటెక్నిక్ విద్యార్థులకు నులి పురుగు నివారణ మందుల పంపిణి



చీరాల : చీరాలసెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో, పాలిటెక్నిక్ విద్యార్థులకు, నులి పురుగు నివారణ మందులను శనివారము పంపిణీ చేసినట్లు , కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. భారత ప్రభుత్వము వారు జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యమముది 2-3-2022 నుండి 05-03-2022 వరకు నిర్వహిస్తున్న సందర్భముగా జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఆద్వర్యము లో పాలిటెక్నిక్ విద్యార్థులకు, నులిపురుగు నివారణా మాత్రలను (ఆల్ బెండాజోల్) పంపిణి చేసినట్లు , కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ కార్యక్రమములో నులిపురుగుల వ్యాప్తి , పిల్లలకు ఎలా సంక్ర మిస్తాయో విద్యార్థులకు వివరముగా తెలియజేసి, వాటి వలన కలుగు దుష్పరిమాణాలను విద్యార్థులకు తెలియజేశారు. నులిపురుగుల నిర్మూ లన వలన, విద్యార్థులకు రక్త హీనత నియంత్రివచ్చునని, వ్యాధి నిరోధకతను పెంచవచ్చునని, పాలిటెక్నిక్ డెప్యూటి డైరక్టర్ డా. కె. విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో పందిళ్లపల్లి ప్రైమరి హెల్త్ సెంటర్ సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, విద్యార్థులకు నులిపురుగు నివారణా మాత్రలను అందచేశారు.





నారాయణ స్కూల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానం

## మీలో ఎవరు లెజెండ్ బహుజన ప్రశ్న మాది లక్ష మీది ప్రోగ్రాం కి వెల్లువెత్తుతున్న స్పాన్సర్ షిప్ లు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :మన బహుజన ఆరాధ్యులు,బహుజన నాయకుల చరిత్రలు,నేటికీ వెలుగులోనికి రాని బహుజన నాయకుల జీవిత చరిత్రలు నేటి తరం వారికి తెలియాలన్న సత్సంకల్పంతో మాస్టర్ కీ(అంబేద్కర్ టివి) టివి ఛానల్ వారు నిర్వహిస్తున్న "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బహుజనుల నుండి స్పాన్సర్ షిప్ లు వెల్లువెత్తుతున్నాయి. డాక్టర్ కె వరప్రసాద్ ?1000/- తో తమ స్పాన్సర్ షిప్ ప్రకటించారు. మన కొరకు పోరాడి,మన అభివృద్ధే ధ్యేయంగా కృషి చేసిన మన నాయకుల చరిత్రలు మన భావితరాలకు తెలియజేయడం మన కర్తవ్యం అని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతున్న మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది అనే కార్యక్రమం పెద్ద సక్సెస్ కాబోతుందని ఈ సందర్భంగా డాక్టర్ కే వరప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్‌ఏనుగుపల్లి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో కుమార్



వి గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : వి . గన్నవరం మండలం పరిధిలోని ఆర్ ఏనుగుపల్లి గ్రామ సచి వాలయం ను ఎంపీడీవో కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. ఇద్దరూ గ్రామవాలంటీర్లు తరచూ విధులకు గైర్హాజరు కావడం పట్లఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు వారికి విధులకుసకాలంలో తప్పనిసరిగాహాజరు కావాలని సూచించినట్లు ఎంపీడీవోతెలిపారు. అదేవిధంగాసచివాలయ రికార్డులను ఆయన పరిశీలించారుఈ కార్యక్రమంలోసచివాలయ కార్యదర్శి బులిస్సురన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్స్ తాడికొండ మహిళా అధ్యక్షురాలుగా రత్నశ్రీ



మార్చి 05 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) గుంటూరు జిల్లా తాడికొండ మహిళా అధ్యక్షురాలుగా రత్నశ్రీ నియమితులయ్యారు. ఈ మేరకు కటికల రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్, తాడికొండ మహిళా అధ్యక్షురాలుగా రత్నశ్రీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రత్నశ్రీ, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రత్నశ్రీ కి సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. రత్నశ్రీ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాకేంద్రం కోరుతూ ఎలక్ట్రీషియన్ల నిరసన దీక్ష




నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 33 వ రోజు శనివారం నరసాపురం ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. యూనియన్ సభ్యులు ఉంగరాల కృష్ణమూర్తి, కడలి దొరబాబు, కర్రి ప్రభాకర్, సింగంశెట్టి బాబ్జి, గాది ఆదిబాబు, మోటూరి శుభాకర్, రావి రమేష్ బాబు, జెట్టి నాగేశ్వరరావు, ఆకుల రాజు, దొంగ నాగేంద్ర, నెల్లిమర్ల నాగరాజు, వేంద్ర నాగరాజు, పోతుల నాని, నక్కా బెన్ని సుధాకర్, ఎండి అయూబ్ ఖాన్, పప్పుల బాబి, మాదిరెడ్డి నాగేశ్వరరావు, కామన రామకృష్ణ, గుడాల రమేష్, ఈతకోట శ్యామ్ రాజు, మోకా సత్యనారాయణ, సుకుమార్ తదితరులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా వీరికి సంఘీభావంగా అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, ఆరేటి మృత్యుంజయరావు, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సాంబ, కంచర్ల నాగేశ్వరరావు, సంకు భాస్కర నాయుడు, వనమాల శ్రీనివాస్, భూపతి సర్వారాయుడు, తాడివాడ రమేష్, మెట్ల రామాంజనేయులు, పిండి ఆదినారాయణ, భీమాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఈ దీక్షలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ గత నెలరోజులుగా నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వం దీనిపై ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాల మేరకు తక్షణమే నరసాపురంలో జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## అమరావతిని రాజధానిగా హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన జనసేన నాయకులు



పి గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని మాత్రమే ఏకైక రాజధానిగా ఉంచాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల పి.గన్నవరం లో జనసేన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాధనాల శ్రీ వేంకట సత్యనారాయణ (జెడి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లాసంయుక్త కార్యదర్శి వాసంశెట్టి కుమార్ మాట్లాడుతూజనసేన పార్టీ అమరావతి ప్రాంతాన్ని రాష్ట్రానికి ఏకైక రాజధానిగాఉంచాలని కోరుతూజనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు గతంలో అనేక సార్లు నిరసన కార్యక్రమాలు,దీక్షలు నిర్వహించడం జరిగాయన్నారు.రాష్ట్రానికి అన్ని విధాలామేలు చేసేందుకు జనసేన పార్టీ బిజెపితో కలిసి ముందుకు సాగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలుఆదిమూలం సూర్యనారాయణ,షేక్ దొరబాబు,సర్పంచులు యల్లమెల్లి కృష్ణవేణి చిట్టిబాబు,పసలపూడి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు అడ్డగళ్ల సిరి సతీష్, తాటికాయల శ్రీను, యడ్ల ఏసుబాబు.తాటికాయల వెంకటేష్, యడ్లపల్లి రాము, కొమ్మూరి మల్లిబాబు, ఆదిమూలం వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :పి గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను వేడుకలు గా కాకుండా మహిళా సమస్యల పరిష్కార వేదిక గా నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మండలంలోని ఊడిమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు ఎం.రాధాకుమారి అనారోగ్యంతో మృతి చెందగా యుటిఎఫ్ నుండి మంజూరయిన రూ.3 లక్షల చెక్కును ఎమ్మెల్సీ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, ఎంఇఓ కోనా హెలినా యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి బసు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట సురేష్ కుమార్, గెడ్డం ఆనందరావు, వరిగెటి రత్నం, కొప్పిశెట్టి శ్రీనివాస్, సిహెచ్ పేర్రాజు,వై. మురళి తదితరులు పాల్గొన్నారు.

## అక్షరం విలువ ఎప్పటికీ సజీవమే... అరసం నేత కోట పురుషోత్తం



కావలి మార్చి 5 ప్రజా పాలన ప్రతి నిధి :ఎంత సాంకేతిక వరిజ్ఞానం వచ్చినా అక్షరం విలువ ఏ మాత్రం తగ్గలేదని అభ్యుదయ రచయితల సంఘం నేత, ఉపాధ్యాయ ఉద్యమ నేత కోట పురుషోత్తం నాయుడు పేర్కొన్నారు.శనివారం స్థానిక యం.యస్.ఆర్ డిగ్రీ కళాశాల లో విప్లవ రచయితల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉన్నం చెంచయ్య చే విరచితమైన సాహితీ లేఖల పుస్తక పరిచయం లో పురుషోత్తం నాయుడు అంతరిస్తున్న సాహిత్య విలువల పై ఆవేదన వ్యక్తంచేశారు.పెడ ధోరణులకు స్వస్తి పలికేలా చెంచయ్య లాంటి వారు యువ రచయితలకు మార్గదర్శకం చేయాలని కోరారు. అధ్యయనం లేని రచన వ్యాసంగం తో సమాజానికి మేలు కంటే కీడే ఎక్కువ గా ఉందని విరసం నేత చెంచయ్య పేర్కొన్నారు. యమ్ యస్ ఆర్ కళాశాల కరస్పాండెంట్ రాజ కుమార్ చౌదరి, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి,కె.యస్.వి.ప్రసాద్, యువ న్యాయవాది నందనవనం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


## ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో కస్తూరిబా విద్యాలయానికి ఇన్వెర్టర్ బహుకరణ

చిలకలూరిపేట:(ప్రజా పాలన)




మహిళాదినోత్సవం సంధర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాదెండ్ల కస్తూరిభా విద్యాలయానికి ఇన్వెర్టర్ బహుకరణ జరిగింది. విద్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని బాల సౌరీలు కు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు దండా రమాదేవి మాట్లాడుతూ కరెంట్ లేని సమయంలో విద్యార్థునుల చదువుకు అంతరాయం కలగకుండ ఉండేందుకు ఈ ఇన్వర్టర్ బహుకరిస్తున్నట్టు తెలిపారు. క్లబ్ చార్టర్ సభ్యురాలు రాచమల్లు పుష్పవతి ఆర్థికసాయంతో ఇన్వర్టార్ అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దండా రమాదేవి, శివకుమారి, మాజీ అధ్యక్షురాలు పోతినేని పద్మవతి, విద్యాలయం ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## శ్రీ గోగులమ్మ ఆలయం వద్ద ముగ్గుల పోటీలు



నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని జక్కంవారి వీధిలో కొలువై ఉన్న శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 70 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనగా న్యాయనిర్ణేతలుగా రంగినీడి భరణి, బండి స్వర్ణలత, పిప్పళ్ళ సుప్రజ లు వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, వనితా క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ విజేతగా మణిమాల అమ్మాజీ, ద్వితీయ విజేతగా నాగజ్యోతి, తృతీయ విజేతలుగా పృద్వి సత్య, తేజస్విని సుష్మ, భార్గవి లు బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కేసరి గంగరాజు, ఆలయ కమిటీ సభ్యులు జక్కం శ్రీమన్నారాయణ, జక్కం కాశి, జక్కం స్వామి, జక్కం రామకృష్ణ, నాయుడు, మల్లాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 24.7 కోట్ల రూపాయలతో రాజవరం-పొదలాడ రోడ్డు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతి నిధి.. పి.గన్నవరం మండలం గంటి పెదపూడి నుండి పి గన్నవరం వరకు సుమారుగా 24.7 కోట్ల రూపాయలతో 10 కి.మీ %=ఒదీ% రోడ్ వేయుటకు పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ రహదారులు అభివృద్ధి పరిచేందుకు, రహదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మంతెన రవి రాజు, గ్రామ సర్పంచ్ దంగేటి సత్యనారాయణ, ఎంపీటీసీలు %=ఒదీ ~ూజుజు% రాజేంద్ర, వైసిపి నాయకులు నక్కా వెంకటేశ్వరరావు,తోలేటి బంగారు నాయుడు, సాధనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 06, మార్చి 2022


# అనేక యుద్ధాలు

మా నవ ప్రస్థానంలో అసంఖ్యాక పోరాటాలు, ఘర్షణలు, యుద్ధాలు జరిగాయి. పంచుకోవడానికి వీలుకుదరని చోట అధీనం చేసుకోవడానికి, పెంచుకోవడం కోసం ఆక్రమణలు చేయడానికి మనుషులు యుద్ధాలు చేస్తూ వచ్చారు. నేల, నీరు సహా సమస్త వనరుల మీద, సాటి మనుషుల మీద అదుపు కోసం అనేక వ్యవస్థలు ఏర్పడ్డాక, ప్రయోజనాల వైరుధ్యం తారస్థాయికి చేరినప్పుడు మాత్రమే భౌతిక యుద్ధాలు అవసరమవుతాయి. అన్ని జీవనరంగాలలో సభ్యత, సున్నితత్వపు విలువలు ఏర్పడినట్టే రణరంగాలకు నియమావళి రూపుదిద్దుకుంది. యుద్ధం దుర్మార్గమైనదే, యువకులకు వృద్ధుల చేత తలకొరివి పెట్టించే కర్కశత్వమే, కానీ, యుద్ధం వెలుపల ఉండే సమాజాలు ప్రశాంతంగా, ఏ ఘర్షణలూ విషాదాలూ లేకుండా ఉన్నాయనుకుంటే అమాయకత్వం. ఏ అలజడీ లేనట్టుగా పైకి కనిపించే సమాజగర్భంలో అనేక అగ్నిపర్వతాలు రగులుతూ ఉంటాయి. నాగరికతా కిరీటాల సమాజాలు, ప్రభుత్వాలు ఇంకా అనేక అగాధాలను, అంతరాలను, వివక్షలను, విద్వేషాలను అనుమతిస్తూనే ఉన్నాయి. అన్ని ఉద్వేగాలను రద్దుచేసి, చావు.. బతుకు అనే ద్వంద్వం మాత్రమే మిగిలే యుద్ధరంగాలలో కూడా చర్మపు రంగు, మత విశ్వాసాలు, జాతి, తెగ, మతం, కులం వర్ధిల్లుతూనే ఉంటాయి. ఉక్రెయిన్ మీద రష్యా చేసిన దాడి అనేక సన్నివేశాలను రచించింది. ఒకటి, నేరుగా బాధితులయిన ఉక్రెయిన్ పౌరులు, ముఖ్యంగా పట్టణాల వాసులు. వారు సురక్షిత ప్రాంతాలకు, పొరుగు దేశాలకు తమ ప్రాణరక్షణ కోసం తరలివెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కరోనా పేరిట లాక్ డౌన్ విధించినప్పుడు భారతదేశ పట్టణాల రహదారులమీద వలసకార్మికులు వేలాదిగా లక్షలాదిగా ఎట్లా పాదయాత్ర మొదలుపెట్టారో, మొదటి బాంబు పడిన రోజున కీవ్ నగరం దారులన్నీ వెలుపలికి వెళ్లే వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దేశం కాని దేశంలో చదువుకోవడానికి, పనిచేయడానికి వచ్చి ఉంటున్న లక్షలాది మంది ఆసియన్లు, ఆఫ్రికన్లు వీరిది మరొక ఘోష. జీవనరంగాలు స్తంభించిపోగానే, పరాయిస్థలంలో నివసించేవారు తీవ్ర అభద్రతకు లోనవుతారు, ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా తమ స్వస్థలాలకు తరలివెళ్లాలని ఆత్రుత చెందుతారు. ఒక పక్కన దాడిని ఎదుర్కొనవలసిన సైనిక బాధ్యత, మరొక పక్క పౌరులను ప్రమాదం నుంచి తప్పించవలసిన పాలనాబాధ్యత నడుమ, దేశపౌరులు కాని ఇతరుల సంరక్షణ బాధ్యత కష్టతరమవుతుంది. అనుకోని పరిణామాలు జరిగితే, ఇతర దేశాలపౌరులకు జరిగే ఎటువంటి ఇబ్బంది అయినా, దౌత్యసమస్యలకు, అంతర్జాతీయ విమర్శలకు దారితీయవచ్చు. తలదాచుకోవడానికి పొరుగుదేశాలకు వెళ్లకతప్పనప్పుడు, ఆ దేశాలు ఎంతవరకు బాధ్యత తీసుకుంటాయనేది మరొకప్రశ్న. రష్యా, ఉక్రెయిన్ నడుమ యుద్ధమేఘాలు చాలా రోజుల ముందు నుంచే కమ్ముకుంటున్నప్పటికీ, భారతీయ విద్యార్థులను వెనక్కిరప్పించుకోవడంపై కేంద్రప్రభుత్వం అలక్ష్యం వహించిందన్న విమర్శలను వింటున్నాము. ఇప్పుడు, ఆ సంక్షోభ పరిస్థితుల నుంచి రక్షించడంలో చేయవలసినంత చేయలేకపోతున్నదని, దేశం తిరిగివచ్చిన విద్యార్థులు చెబుతున్నదానిని బట్టి అర్థమవుతున్నది. భారతీయ విద్యార్థులకు సరిహద్దుల దాకా చేరుకోవడం కష్టమవుతున్నది. చేరుకున్నాక, పొరుగుదేశాలలో ప్రవేశించడానికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తమను విమానాలలో వెనక్కు తీసుకువెళ్లే వంతు వచ్చేవరకు నిరీక్షణలో, ఆలనాపాలనా తగినంతగా ఉండడం లేదు. ఇవన్నీ కాక, ఉక్రెయిన్ లోనే బంకర్లలో ఉండిపోయినవారు సహాయం కోసం చూస్తూనే ఉన్నారు. రైళ్లకోసం బస్సుల కోసం గుమిగూడినవారి మీద బాంబులు పడుతున్నాయి. చనిపోతున్నారు. భారతీయ విద్యార్థులను మానవ కవచాలుగా ఉపయోగించుకుంటున్నారని ఒక పక్షం, ఇతర దేశస్థుల తరలింపు జరుగుతున్నదని తెలిసినా దాడులు జరుపుతున్నారని మరొకపక్షం పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ మధ్యలో, ఎన్నికల వేళ, తగినంత ప్రయోజనం కోసం భారతీయుల తరలింపును పంచరంగులలో చూపించే హీన కార్యక్రమం ఒకటి సాగుతున్నది. అంతా బాగానే ఉన్నదని చెప్పమంటూ విమానం దిగిన బాధితులను అధికారులు బతిమాలుకుంటున్నారట. ఎందుకు ఆ దేశం వెళ్లవలసి వచ్చింది భగవంతుడా అని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. అది సహజమే. ఉక్రెయిన్ లో మరణించిన భారతీయ విద్యార్థి తండ్రి, ఇంటర్ మీడియెట్ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన తన కుమారుడికి దేశంలో మెడికల్ సీటు రాకపోవడం వల్లనే విదేశాలకు వెళ్లవలసి వచ్చిందని వాపోయారు. దానితో రిజర్వేషన్ల మీద చర్చ మొదలయింది. అర్హులయిన అందరు విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులో ఉండేలా తగినన్ని కళాశాలలను తక్కువ ఫీజులతో, ప్రభుత్వ యాజమాన్యంలో ఏర్పాటు చేయడం దీనికి పరిష్కారం అవుతుంది తప్ప, రిజర్వేషన్లను తప్పుపట్టడం సరికాదు. మన దేశంలో ప్రైవేటు కళాశాలలు వసూలు చేసే ఫీజుల కంటె తక్కువలో చదువుకోవచ్చునని ఉక్రెయిన్ కు వెళ్లారు, ఎవరూ ఊహించని విధంగా ఈ ఉపద్రవం వచ్చింది. ఉపద్రవం నుంచి బయటపడడంలో అంతర్జాతీయ స్థాయిలో ఒక సామాజిక వివక్ష విద్యార్థులకు ఎదురయింది. అది వర్ణవివక్ష. భారతీయులకే కాదు, తెల్లచర్మంలేని ఆఫ్రికన్లకు, ఇతర దేశాల ఏషియన్లకు కూడా ఆ వివక్ష అనుభవంలోకి వచ్చింది. రైళ్లలో, బస్సుల్లో సరిహద్దులకు తరలించేటప్పుడు, ఉక్రెయిన్లకు, ఇతర యూరోపియన్లకే ప్రాధాన్యం లభించింది. సరిహద్దుల్లో తోపులాటలకు, ఘర్షణలకు కారణం తెల్లవారికి ప్రాధాన్యమివ్వడం. ఇక, అంతర్జాతీయ వార్తాచానెళ్లలో అయితే, ఉక్రెయిన్ నుంచి తరలివస్తున్న వారి కష్టాలను వర్ణించేటప్పుడు, ప్రధానంగా ఉక్రెయిన్లనే చూపిస్తూ, ఎక్కడో ఇరాక్ లోనో, ఆఫ్ఘనిస్థాన్ లోనో, సిరియాలోనో కాదు, మన ఐరోపాలోనే ఇటువంటి పరిస్థితి రావడం ఎంత ఘోరం, ఐరోపావాసులకు ఎంత కష్టం వచ్చింది–, అంటూ కథనాలు ప్రసారం చేస్తున్నారు. రెండో ప్రపంచయుద్ధానికి ప్రధాన రంగస్థలం ఐరోపానే. కానీ, ఆ తరువాత యుద్ధరంగాలు అధికంగా దక్షిణార్థగోళంలోనే. చిన్నచిన్న దాడులు, ఆక్రమణలు జరగలేదని కాదు, బోస్నియాయుద్ధంలో అత్యంత అమానుషత్వం చెలరేగలేదనీ కాదు. కానీ, సాపేక్షంగా గత ముప్పాతికేళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఐరోపాలో ప్రస్తుతానిది ఉపద్రవమే. కానీ, ఒళ్లంతా గాయాలై ఉన్న పశ్చిమాసియాను ఎవరు ఓదార్చారు? వారి ప్రాణాలకు ఎవరు విలువ ఇచ్చారు?

# నిర్వీర్యమౌతున్న ప్రాథమిక పరపతి సంఘాలు!

రైతాంగానికి అందుబాటులో ఉండేవి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు. మొదట ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘ సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుం 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్ర స్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. భారతదేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరలో ప్రారంభమైంది. గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారికి వ్యతిరేకంగా సహకార వ్యవస్థను ఏర్పాటు చేశారు. రైతాంగానికి రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుంచి జిల్లా సహకార బ్యాంకులకు, అక్కడి నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అయ్యేవి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు, చిన్న మొత్తాల రుణ గ్రహీతలకు రుణ సహకారం అందించాలి. ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరిగా నెరవేర్చలేక పోతున్నాయి. 1980 వరకు రైతాంగానికి రుణాలు అందించటంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు




కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకుల ప్రైవేటీకరణ విధానాల వల్ల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్య రుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్యం ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2,051 ప్రాథమిక సంఘాలున్నాయి. వీటిలో అధిక శాతం పంట రుణాలకే పరిమితమయ్యాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీల రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయటం వాటి అవినీతికి నిదర్శనం. రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016–17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. చత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్‌లో 35, రాజస్థాన్‌లో 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా, వీరిలో సంస్థాగత రుణాలు పొందిన వారు వరుసగా 16, 21, 19శాతంగా ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాల ఇవ్వటం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూయజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వటానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నర వరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వు బ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించటం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015–16లో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు ఇచ్చిన రుణాలు 17 శాతం అయితే, 2018 నాటికి 12 శాతానికి తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షలకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలు తగ్గి, వాణిజ్య బ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76% రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం, వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నాయి. ఇంతకు ముందు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులను ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చారు. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంట రుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్య బ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో విస్తృతంగా సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి, కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి. ఆవిధంగా సహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.

# విదేశీ విధానాలతో దేశం 'విశ్వగురు' అవుతుందా?

నూతన జాతీయ విద్యా విధానం–లో ప్రస్తావించిన సెమిస్టర్ విధానం, 21వ శతాబ్దపు నైపుణ్యాలు, మల్టీ డిసిప్లీనరీ, అకడమిక్ క్రెడిట్ బ్యాంకు, నాలుగేళ్ల డిగ్రీ, ఆ డిగ్రీలో మల్టిపుల్ ఎంట్రీ–ఎగ్జిట్, విదేశీ విశ్వవిద్యాలయాలు, ఆన్ లైన్ చదువులు మొదలైన అంశాలలో 'భారతీయత' ఇసుమంతైనా కనిపిస్తోందా? గురువు ప్రత్యక్ష బోధన లేకుండా ఆన్‌లైన్ లో బోలెడు క్రెడిట్స్ పొందడం నలందా, తక్షశిల సంప్రదాయమా? పురాతన వారసత్వం, విశ్వగురు పాత్ర వంటి గంభీర భావనల మాటున దాగిన అసలు అజెండా ఉన్నత విద్యా కార్పొరేటీకరణే. మోదీ ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యావిధానం(ఎన్ఇపీ)–2020తో భారతదేశం తిరిగి 'విశ్వగురు' పీఠాన్ని అధిరోహించనున్నదని అధికార నేతలు, అనధికార ప్రముఖులు చాలామంది చెబుతున్నారు. ఇప్పటివరకు మనదేశంలో బ్రిటీష్ విదేశీ విద్య వారసత్వమే కొనసాగుతూ వచ్చిందనీ, మొట్టమొదటిసారిగా దేశ విద్యావ్యవస్థ 'భారతీయకరణ' అవనున్నదనీ ప్రకటిస్తున్నారు. ప్రాచీన తక్షశిల, నలందా యూనివర్సిటీలలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది విద్యార్థులు చదువుకునేవారనీ, అలా తిరిగి భారత దేశ 'విశ్వగురు పాత్ర'ను పునఃప్రతిష్ఠించనున్నట్లు, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు 'భారతీయ జ్ఞాన పద్ధతులు' పాఠ్య ప్రణాళికలో భాగమవుతాయని ఎన్ఇపీ–2020లో కూడా రాయడం జరిగింది. ఆనాడు తక్షశిల, నలందాలలో మల్టీ డిసిప్లీనరీ వాతావరణంలో విద్యా బోధన జరిగిందనీ, కావున ప్రస్తుతం కూడా మల్టీ డిసిప్లీనరీ ఉన్నత విద్యా సంస్థలు మాత్రమే ఉండాలని ఎన్ఇపీ–2020 పేర్కొంది. దీనర్థం ప్రాకృతిక, సామాజిక, మానవీయ శాస్త్రాలుబీ భాషలు, లలిత కళలు అన్నింటినీ అభ్యసించగలిగే అనేక కోర్సుల కాంబినేషన్ ఉండాలనీ, వందలాది సబ్జెక్టులలో ఇష్టం వచ్చిన ఏ కోర్సు కాంబినేషన్ నైనా ఎన్నుకునే ఛాయిస్ విద్యార్థులకు ఉండాలని. దీన్ని ఆధునిక పరిభాషలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్) లేదా అకడమిక్ బ్యాంక్ క్రెడిట్(ఏబీసీ) అని పిలుస్తున్నారు. ఇలా విద్యార్థి ఇచ్ఛ మేరకు ఎన్నుకోవడాన్ని 'అనేక కళల్లో జ్ఞానం', 'లిబరల్ విద్య', 'హొలిస్టిక్ విద్య' అని ఎన్ఇపీ–2020 అభివర్ణించింది. వాస్తవానికి తక్షశిల, నలందా యూనివర్సిటీలు నాడు గొప్ప జ్ఞాన కేంద్రాలుగా విలసిల్లినప్పటికీ, ఆ కాలంనాటికి పెంపొందిన జ్ఞానం చాలా పరిమితమైనది. కావున 64 కళలతో సహా సమస్త జ్ఞానాన్ని అధ్యయనం చేయడం సాధ్యమై ఉండొచ్చు. కానీ శాస్త్ర విజ్ఞానం అనేక శాఖోపశాఖలుగా ఎంతో విస్తరించిన నేటి ఆధునిక కాలంలో మల్టీ డిసిప్లీనరీ పేరుతో దాన్ని అనుసరించడం అసాధ్యమేకాక అవివేకం కూడా. వాస్తవానికి తక్షశిల, నలందాల ప్రాచీన ఘనతను ఆదర్శంగా పైకి ఉదహరించినప్పటికీ, లోపల సిఫార్సు చేసిన మల్టీ డిసిప్లీనరీ, సీబీసీఎస్, ఏబీసీ మొదలైనవన్నీ అమెరికా యూనివర్సిటీలలో అనుసరిస్తున్న పద్ధతులు. ఈ విదేశీ మోడల్స్‌ను ఏకంగా కాపీ చేసి, దానికి స్వదేశీ తక్షశిల, నలందాల స్వదేశీ టాగ్‌లను తగిలించడం జరిగింది. అలాగే తక్షశిల, నలందాల భారీ పరిమాణ స్థాయిని ఉదహరిస్తూ, ప్రస్తుతం కూడా మూడు వేలమందికి పైగా విద్యార్థులు ఉండే ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే కొనసాగేలా చేయాలని ఎన్ఇపీ–2020 నిర్దేశించింది. ఇది చాలా ప్రమాదకరమైంది. నేడు ప్రభుత్వరంగంలోని డిగ్రీ కాలేజీలు, యూనివర్శిటీల పరిస్థితి నానాటికీ తీసికట్టుగా ఉంది. కనీస వసతులు కరువై, ఏళ్లతరబడి అధ్యాపక పోస్టులు ఖాళీగాపడి, పరిశోధన మాట అటుంచి బోధన–అభ్యాసం సైతం అటకెక్కింది. ఇక్కడున్న కోర్సులకే దిక్కూదివాణంలేక డిపార్టుమెంట్‌లకు డిపార్టుమెంటులే మూతబడుతుంటే, లిబరల్ విద్యతో సహా వందలాది మల్టీ డిసిప్లీనరీ కోర్సు కాంబినేషన్స్‌తో, వేలాది విద్యార్థులతో విరాజిల్లే భాగ్యం కలిగే అవకాశం ఉందా? అసాధ్యం. 'విశ్వగురుపాత్ర'ను పునఃప్రతిష్ఠించడానికి 'భారతదేశం గ్లోబల్ విద్యా గమ్యంగా ప్రమోట్ చేయబడుతుందనీ, అందుకుగాను వంద విదేశీ ప్రఖ్యాత యూనివర్శిటీలను అనుమతించాలనీ, మనదేశ ఉన్నత విద్యా సంస్థలు ఇతర దేశాలలో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని' ఎన్ఇపీ–2020 చెబుతోంది. ప్రముఖ విదేశీ యూనివర్శిటీలు వచ్చి, వాటి క్యాంపస్‌లను నెలకొల్పితే మనదేశ ఉన్నత విద్యలో ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి పెంపొందుతాయని కొద్దిమంది భావిస్తారు. అయితే ఇదొక భ్రమాజనితమైన ఆశ. ఎందుకంటే ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ప్రిన్స్‌టన్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు ఒకానొక సామాజిక ప్రగతిశీల చారిత్రక దశలో స్థాపితమై, మానవాళి సంక్షేమం, సామాజిక ప్రగతి లక్ష్యంగా విద్యా బోధన, అభ్యాసం, పరిశోధన జరిగాయి. అందువల్ల వివిధ జ్ఞాన శాఖల్లో ఎంతోమంది శాస్త్రవేత్తలు, చరిత్రకారులు, సామాజిక విజ్ఞాన పారంగతులు, మేధావులు పుట్టుకొచ్చారు. మన దేశంలో సైతం స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే, జగదీష్ చంద్ర బోస్, సత్యన్ బోస్, సి.వి.రామన్, మేఘనాథ్ సాహా తదితరులు శాస్త్రవిజ్ఞానంలో నూతన ఆవిష్కరణలను చేయడమేకాక, వారు పనిచేసిన విద్యా, పరిశోధనా సంస్థల ప్రమాణాలను పెంపొందించి, వాటికి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చి పెట్టారు. ఇప్పుడు ప్రగతి నిరోధక పెట్టుబడిదారీ ప్రపంచీకరణ, విద్యతో సహా సమస్త రంగాలను ఒకేఒక్క నగ్న లాభాపేక్షకు బలిచేస్తున్న కాలంలో విదేశీ యూనివర్శిటీలు విద్యాప్రమాణాలను పెంపొందించడానికి అడుగుపెడతాయని ఆశించగలమా? వాస్తవానికి విదేశీ యూనివర్శిటీల ప్రవేశం ప్రపంచ వాణిజ్య సంస్థ గ్యాట్స్ ఒప్పంద నిబంధనలకు అనుగుణంగా జరుగుతోంది. ఈ ఒప్పందానికి సమ్మతించిన మన పాలకులు మనదేశ విద్యా వ్యవస్థను గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానించడానికి అమెరికాలోలాగా నాలుగేళ్ళ డిగ్రీ కోర్సుకు, విద్యలో విదేశీ పెట్టుబడులకు సన్నాహాలు చేస్తున్నారు. గ్యాట్స్ ఒప్పందం ప్రకారం విద్య వాణిజ్యం చేసే సేవ, విద్యాసంస్థ ఆ సేవనందించే సరఫరాదారు, ఉపాధ్యాయుడు ఆ సేవకు ఫెసిలిటేటర్, విద్యార్థి ఆ సేవను పొందే వినియోగదారుడు.

ఈ విధంగా ఫక్తు వ్యాపార భాషలో విద్యను నిర్వచించిన సామ్రాజ్యవాద గ్యాట్స్ ఒప్పందంలో భాగంగా వస్తున్న విదేశీ యూనివర్సిటీలు 'విశ్వగురు పాత్ర'ను పోషిస్తాయనీ, విద్యావ్యవస్థ 'భారతీయకరణ' అవుతుందని విధానకర్తలు నమ్మబలుకుతున్నారు. ఇక ఎన్ఇపీ–2020లో ఆకాశానికెత్తిన 'భారతీయ జ్ఞాన పద్ధతుల' గురించి కొంత చెప్పాలి. నిజమే! ప్రాచీన కాలంలో ఇప్పుడు మన దేశమని భావిస్తున్న (అప్పటికి భారతదేశమనే భావనే లేదు) భూభాగంపై విజ్ఞాన శాస్త్ర కృషి జరిగింది. ఆనాడు ఆర్యభట్ట, భాస్కరాచార్యుడు, చరకుడు, సుశ్రుతుడు తదితర తాత్వికులు ఖగోళ, గణిత, వైద్య రంగాలలో కొన్ని సూత్రీకరణలు చేసి శాస్త్ర విజ్ఞానానికి బీజాలు వేశారు. ఈ ఆవిష్కరణల గురించి నేటి తరాలకు తెలియాలి. అయితే వీటిని ఒక ప్రత్యేక జాతికి, మతానికి, భౌగోళిక సరిహద్దులకు, సంస్కృత భాషకు, వేద, వేదాంతాలకు ముడిపెట్టి చెప్పడం చారిత్రక విరుద్ధమేకాక సంకుచితం చేయడమవుతుంది. వాస్తవానికి ప్రాచీన కాలంలో భారత భూభాగంతో పాటుగా, గ్రీకు, ఈజిప్టు, బాబిలోనియా (నేటి ఇరాక్) నాగరికతల కాలంలో వైజ్ఞానిక భావనల పరికల్పన జరిగి, జ్ఞానాన్ని భౌగోళిక సరిహద్దులను దాటి పంచుకోవడం జరిగింది. అలాగే ఆధునిక కాలంలో యూరప్‌లో వచ్చిన విజ్ఞానమంతా ప్రపంచ పరివ్యాప్తమైంది. ఈ విధమైన శాస్త్రీయ, చారిత్రక దృష్టితో కాకుండా, ఆధునిక విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలన్నీ ప్రాచీన కాలంలోనే కనుగొన్నారనీ, విజ్ఞానమంతా వేదాలలోనే ఉందని చెబుతూ భావి తరాలలో తప్పుడు భావనలను పెంపొందించడం, జాతి దురహంకారాన్ని ప్రేరేపించడం జరుగుతోంది. మరి ఎన్ఇపీ–2020లో ప్రస్తావించిన సెమిస్టర్ విధానం, 21వ శతాబ్దపు నైపుణ్యాలు, మల్టీ డిసిప్లీనరీ, అకడమిక్ క్రెడిట్ బ్యాంకు, నాలుగేళ్ల డిగ్రీ, ఆ డిగ్రీలో మల్టిపుల్ ఎంట్రీ–ఎగ్జిట్, విదేశీ విశ్వవిద్యాలయాలు, ఆన్‌లైన్ చదువులు మొదలైన అంశాలలో 'భారతీయత' ఇసుమంతైనా కనిపిస్తోందా? గురువు ప్రత్యక్ష బోధన లేకుండా ఆన్‌లైన్‌లో బోలెడు క్రెడిట్స్ పొందడం నలందా, తక్షశిలల సంప్రదాయమా? అమెరికా మోడల్స్‌కు మసిపూసి మారేడుకాయ చేయడానికి ప్రాచీన సంస్కృతి, పురాతన వారసత్వం, జాతి పరంపర, విశ్వగురు పాత్ర వంటి గంభీర పదజాలాన్ని పలుమార్లు వాడడం జరిగింది.

## తాగు నీరు విడుదల చేయాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి05 :గుడివాడ 11వ వార్డు లో తమ సమస్యలను గుర్తించి సక్రమంగా తాగు నీరు విడుదల చేయాలని నినాదాలు చేస్తూ స్థానిక మహిళలు మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ చాంబర్ల ముందు ధర్నా నిర్వహించారు. తాము సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నా సంవత్సరాల తరబడి త్రాగునీరు అందించకపోవడం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాగునీటి సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా , ప్రయోజనం లేకపోవడంతో నేడు ఆందోళనకు దిగినట్లు స్థానిక నివాసితులు వాపోయారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులతో పాటు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు భూషణ్ ఫోన్ ద్వారా హామీ ఇవ్వడంతో తమ నిరసన కార్యక్రమాన్ని విరమిస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ అబూ మీడియాకు తెలిపారు. నిరసన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో 11వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ కొండాలమ్మ జాతరలో పాల్గొన్న చైర్ పర్సన్



నరసాపురం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 8వ వార్డులో కొలువై వున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం సందర్భంగా శనివారం 8 వ వార్డు కౌన్సిలర్ బర్రి జయరాజు, ఆయన సతీమణి మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ లు జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి గరగలను శిరస్సు పై ఉంచుకొని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతోనే ఈస్థాయిలో ఉన్నామని పట్టణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించామని అన్నారు. పట్టణ ప్రజలందరికీ శ్రీ కొండాలమ్మ వారి జాతర మహోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అఖండ అన్నసమారాధన



ఉండి, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి మండలం ఎన్.ఆర్.పి అగ్రహారం బీసీ కాలనీలో బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి 19వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం అఖండ అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి అభిషేక, నిత్యసహస్ర, అర్చన, నైవేద్య హారతి మొదలగు కార్యక్రమాలను మాజీ సర్పంచ్ మునుకోల సింహాచలం విశేష సహకారంతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త పెండిం పెద్దిరాజు, మాజీ సర్పంచ్ మునుకోలు సింహాచలం మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన బాల సుబ్రమణ్యస్వామి భక్తుల పాలిట కల్ప తరువుగా ఉన్నారని ఎంతోమంది భక్తుల కోరికలను తీర్చిన స్వామిగా ఈ ఆలయానికి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని తెలిపారు. గత 19 సంవత్సరాలుగా వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని తెలిపారు. బాల సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం పునః నిర్మాణంలో ఉందని భక్తులు ఎవరికి తోచిన సహాయం వారు అందిస్తూ స్వామివారి ఆలయ నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గాలవల్లి ధనుంజయ దంపతులు, పెండిం పెద్దిరాజు దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజుపాలెం, ప్రజాపాలన : రాజుపాలెం మండల అధ్యక్షులు తోట.నరసయ్య మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నా కార్యకర్తల శ్రేయస్సు జనసేన లక్ష్యం అని క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు మెడికల్ ఇన్సూరెన్స్ 50 వేల వరకు మరియు ప్రమాద భీమా 5లక్షలవరకు ఇస్తున్నారు అని ప్రతిఒక్కరు జనసేనపార్టీ కుటుంబంలో భాగస్వాములు కావాలని అన్నారు,అధికసంఖ్యలో ప్రజలు సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాజుపాలెం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు పులిబండ్ల.శ్రీనివాసరావు(ఆర్య),మండల ప్రధాన కార్యదర్శి కేదారి. రమేష్,సంయుక్త కార్యదర్శి చెవుల.ఆంజనేయులు, లక్ష్మిశెట్టి.నీలేంద్రనాథ్, తోట.మణికంఠ ,రామన.పూర్ణ చంద్రరావు మరియు జనసేనపార్టీ నాయకులు.అభిమానులు పాల్గొన్నారు

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం రైల్వే స్టేషన్, బీఆర్టీసీ రోడ్డు, వాంబే కాలనీ మాతృదేవో వృద్ధుల ఆశ్రమాలలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతులమీదుగా అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం నుండి కొన్ని వేలమందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దాత పరిమికాయల నిర్వాన్ కృష్ణ సహకారంతో 100మందికి పైగా అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాసరావు, దత్తిజ్యోతి,పబత్తి కృష్ణ, గోపు రామచంద్ర ప్రసాద్, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న తల్లిని వదిలేసి అమెరికా పారిపోయిన కసాయి కొడుకు




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి05: తండ్రిఅప్పులుతీర్చకపోవడంతో పాటు, తనను చూడడం లేదని గన్నవరంలో వృద్ధురాలి ఆందోళన సంఘటన చోటు చేసుకుంది గన్నవరం సొసైటీ పేట ఇంటి ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన గరిమెళ్ళ సత్యనాగ కుమారి కుమారుడు గరిమెళ్ళ వెంకట ఫణీంద్ర చౌదరి తన ఆస్తి రాయ్యించుకొని తనను చూడటం లేదని ఆవేదన ఆస్తి మొత్తం రాయ్యించుకొని కొడుకు అమెరికా పారిపోయి పట్టించుకోవడం లేదని ఆందోళన సమస్యపై జిల్లా కలెక్టర్, స్పందనలు, గవర్నర్ ను సైతం కలిసిన పట్టించుకొనే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్న కన్నతల్లి

## అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య రంగంలో అద్భుత ఆవిష్కరణలు



విజయవాడ,ప్రజాపాలన ప్రజాపాలన : వైద్య రంగంలో అనేక అద్భుత ఆవిష్కరణలు జరిగాయని, ఆధునిక వైద్య విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నగరంలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ నందు నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ స్థాయి వైద్య సదస్సు శనివారం ప్రారంభమైంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, విజయవాడ ఆబ్స్టెటిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీల సహకారంతో నిర్వహిస్తున్న అను మై బేబీ సీఎంఈ-2022ను డాక్టర్ దుట్టా రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సదస్సులో తొలిరోజైన శనివారం నాడు అను మై బేబీ సీఎంఈ-2022 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఎంఏ విజయవాడ అధ్యక్షుడు డాక్టర్ రసిక్ సంఘ్వి, ఐఏపీ విజయవాడ అధ్యక్షుడు డాక్టర్ వై. సాయికిశోర్, వీవోజీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ కె. గీతాదేవి ముఖ్య అతిధులు హాజరయ్యారు. ఈ సదస్సుకు అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ రమేష్ గాజుల కార్యనిర్వాహక అధ్యక్షుడుగానూ, డాక్టర్ కె. దుర్గానాగరాజు, డాక్టర్ పి. నటరాజ కార్యనిర్వాహక కార్యదర్శులుగానూ వ్యవహరిస్తున్నారు. సదస్సులో చివరిరోజైన ఆదివారం నాడు ప్రసూతి వైద్య రంగంలోని పలు అంశాలపై విశ్లేషణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# బి.సి జనగణన జరిగేంత వరకు పోరాటం ఆగదు: రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం




కావలి మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా బి. సి జనగణన జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశిన శంకర్ రావు గౌడ్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షులు కేశిన శంకర్ రావు గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు మల్లేశ్వరావు ,యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ సమన్వయ కమిటీ కార్యదర్శి బ్రహ్మానంద శర్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి పది సంవత్సరాలకు జనగణన చేపట్టాలని చట్టం తెలియజేస్తుందన్నారు. దానితో పాటు ఒ బి సి రిజర్వేషన్ చేపట్టాలని ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. బి సి జనగణన చేపడితే రాజికీయంగా మా పర్సంటేజితో మా వాట ఎంత మా సంక్షేమం ఎంత అని కూడా తేలుతుందన్నారు. అలానే దేశ వ్యాప్తంగా 18 పార్టీలు ,8 రాష్ట్రాలు ఒ బి.సి జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేసి ఉన్నా కేంద్ర ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలేదన్నారు. ప్రధానమంత్రి మోడీ ఒక బి సి కులానికి చెందిన వారై కూడా బి.సి లకు చేసింది ఏమి లేదన్నారు. అలానే పార్లమెంట్ మెంబర్ గా ఉన్న బి సిలు కూడా బి.సిల సమస్యలపై పాటుపడింది లేదన్నారు. జనగణన తక్షణమే చేపట్టాలని డిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దర్నా కూడా చేసామన్నారు. మాకు ఆ రోజు డిల్లీలో అనేక పార్టీలు మద్దతు పలికాయన్నారు. అనేక రాజకీయ పార్టీలను బి.సి ఓట్ బ్యాంక్ కు మాత్రమే వాడుకుంటున్నారని ఇక మీదట ఇలా కుదరదని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అలానే మహిళా దినోత్సవం రోజు కూడా మా బి సి మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. అలానే రేపటి రోజు ఆదివారం కడపలో తరువాత అనేక జిల్లాలలో బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనగణన పై పోరాటం చేస్తామన్నారు. జనగణన చేసేంత వరకు బి.సి సంక్షేమ సంఘం పోరాటం చేస్తూనే ఉంటుందని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్దం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరావు ,జిల్లా కార్యదర్శి చిలకపాటి మాల్యాద్రి ,కావలి డివిజన్ అధ్యక్షులు పంది పెనుగొండయ్య గౌడ్ ,జంపాని వంశీ ,రవీంద్ర, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి, ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు మార్చి05( ప్రజా పలన ప్రతినిధి) :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని శనివారం ఆయన నివాసంలో పొన్నూరు శాసనసభ్యుడు కిలారి రోశయ్య తో పాటు శాసన మండలి సభ్యుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసిన కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులు రాజధాని అంశం తదితర విషయాలను చర్చించుకున్నారు. మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మారెడ్డి , కిలారి లకు విజయసాయిరెడ్డి కృతజ్ఞత తెలిపారు.

## సచివాలయ సిబ్బందికి అవగాహన

పొన్నూరు మార్చి 05(ప్రజా పలన ప్రతినిధి) :గ్రామ సచివాలయాల పరిధిలో సిబ్బంది జగనన్న వన్టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని అవగాహన చేసుకోవాలని మండల తాసిల్దార్ రత్నం అన్నారు. కటేంపూడి, దొప్పలపూడి గ్రామాలలోని సచివాలయాలు ఆయన సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లోని గతంలో ఇళ్ల నిర్మాణం కొరకు రుణాలు తీసుకున్న లబ్ధిదారులను గుర్తించి ఓ టి ఎస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. లబ్ధిదారులు రుణాలు చెల్లించేందుకు సిబ్బంది కృషిచేసి నూరు శాతం పథకం విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా గ్రామాలలో లబ్ధిదారుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని కోరారు.

## ప్రసూతి వార్డులో ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ మార్చ్ 5 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) లో రూ.10 లక్షల అంచనా విలువతో అత్యాధునిక వసతులతో నూతనంగా ఏర్పాటుచేసిన డెలివరీ వా ర్డును శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావుశనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్(ప్రభుత్వ ఆసుపత్రి)ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని , అందులో భాగంగానే రూ .10 లక్షల వ్యయంతో అత్యాధునిక వసతులతో ఏ ర్పాటుచేసిన డెలివరీ ఆపరేషన్ వార్డును ప్రారంభిం చామని , ఆసుపత్రికి వచ్చే రోగులకు - ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు , ఆసుపత్రిలోనే ఆక్సి జన్ ప్లాంట్ , కరోనా చికిత్సకు స్పెషల్ వార్డులు ఏర్పా టు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు సూపర్డెంట్ బేబీ కమల , కమిటీ సభ్యులు విజయ ల క్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తెలుసుకున్న వర్లకుమార్



పామర్రు : పమిడిముక్కల మండల చెరుకు రైతులు పడుతున్న ఇబ్బందులను వారి సమస్యలను తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా గారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీల ద్వారా రుణాలిచ్చేవారని ఇప్పుడున్న ప్రభుత్వం అసలు రైతులను పట్టించుకోవటం లేదని రైతులు ఇంఛార్జ్ గారికి తమ బాదలను చెప్పుకున్నారు.అసలు ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రజల పట్ల వారు ఎదుర్కొంటున్న అవగాహన పై అవగాహన లేదని రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే రుణాలను కూడా రైతులకు ఇప్పించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఇప్పటికైన జగన్ ప్రభుత్వం మేలుకుని రైతుల సమస్యలపై స్పందించి రుణాలను సబ్సిడీల ను అందించాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ లివర్ల కుమార్ రాజా గారు...లి డిమాండ్ చేశారు...

## మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు చలో విజయవాడ




గన్నవరంప్రజాపాలన ప్రతినిధి మార్చి05: మార్చి14న ఛలో విజయవాడ జయప్రదం చేయాలని తద్వారా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు ప్రభుత్వం ద్రుష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఛలో కార్యక్రమం నిర్వహించాలని మన సంగం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని రాష్ట్ర కార్యదర్శి కాట్రగడ్డ స్వరూపారాణి గన్నవరం మండల మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల జనరల్ బాడీ లో పాల్గొని మాట్లాడారు కేంద్రం ప్రవేశ పెట్టిన పథకం నకు నిధులు మంజూరు లో అలసత్వాన్ని ప్రదర్శిస్తూ పథకం నిర్వీర్యం నకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు కార్పొరేట్లు కు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం ద్వారా నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాల ను కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని వత్తిడి చేస్తున్నారు అందులో భాగంగానే మన రాష్ట్రంలో తాడేపల్లి గొల్లపూడి లాంటి ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం కోసం షెడ్డు లు ప్రారంభం చేస్తుందన్నారు ఇలాంటి పరిస్థితుల్లో మనకు పోరాటం తప్ప మరో మార్గం లేదు అన్నారు అందుకే ఈ ఛలో విజయవాడ జయప్రదం నకు అందరూ క్రుషి చేయాలని అన్నారు అలాగే మార్చి 28,29 దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె లో పాల్గొని సమ్మె ను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పి మహేష్ సంగం మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్లజర్ల పద్మకుమారి గండికోట సమ్మక్క జిల్లా నాయకులు మల్లంపల్లి లలితకుమారి సుందరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ గిడ్డంగుల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



మైలవరం మార్చ్ 5 ప్రజాపాలన ప్రతినిధి : జి కొండూ రు మండలం వెలగలేరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం లో రూ 833 లక్షల రూపా యల వ్యయంతో నూతనంగా నిర్మించినున్న గిడ్డంగు లు కు శనివారం మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయనమాట్లాడుతూరైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మో హన రెడ్డి రైతుల పక్షాన పనిచేస్తున్నారని తెలిపారు.రూ 8.33 కోట్ల రూపాయల వ్యయంతో గిడ్డంగులు నిర్మా ణం వల్ల ఈ ప్రాంతంలో రైతులకు ఎంతో ఉపయోగం జరుగుతుందన్నారు రైతులు గిడ్డంగులను సద్వీని యోగం చేసుకోవాలని కోరారు.జరుగుతున్న అబివృ ద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత చేస్తున్న అసత్య పని కిమాలిన ఆరోపణలు గౌరవ(కౌరవ)సభల పేరుతో ప్రతిరోజు గ్రామాల్లో చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కోట్టాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమం లోఆంధ్రపదేశ్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కరీ ముల్లా షేక్ అమీన్, స్థానిక నాయకులు ప్రజాప్రతిని ధులు ఈ సందర్భంగా వేర్ హౌసింగ్ అధికారులు స్థా నిక నాయకులను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదుని సత్కరిం చారు

## అవమానపరిచిన సినీ యాక్టర్లు మంచు మోహన్ బాబు, మంచు విష్ణులను అరెస్ట్ చేయాలి




చీరాల : నాయి బ్రాహ్మణ కులాన్ని అవమానపరిచి, నాగ శ్రీను పై తప్పుడు కేసులు పెట్టి నందుకు, సినీ హీరో మోహన్ బాబు మరియు కుమారుడు విషు? ని అరెస్ట్ చేయాలని, తక్షణమే వారిచే నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పించాలని, మోహన్ బాబు, విషు? ల తీరును వ్యతిరేకిస్తూ,చీరాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో, చీరాల గడియార స్తంభం సెంటర్లో నిరసన తెలిపారు.నాయి బ్రాహ్మణ నాయకులు వెంకట స్వామి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నాగ శ్రీను ను పదకొండు సంవత్సరాల నుండి, సినీ నటుడు మంచు మోహన్ బాబు ,మంచు విషు? దగ్గర హెయిర్ డ్రెస్సర్స్ గా పని చేసిన వ్యక్తిని, కొన్ని రోజుల క్రితం మోహన్ బాబు, విషు? ఇద్దరు కలిసి అతనిని, మానసికంగా ఇబ్బంది పెట్టి,మోకాళ్ళ మీద కూర్చోబెట్టి, శ్రీను ను కులం పేరుతో తిట్టి ,అసభ్య కర పదజాలం తో దురా్షలాడి, అవమాన పరిచటమే కాకుండా, 5 లక్షల రూపాయలు విలువచేసే మేకప్ కిట్ పోయిందని, తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. వీళ్ళ పైన చట్టపరంగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచవరపు వెంకటేశ్వర్లు ,బోసు బాబు, గుడి వాడ సత్యనారాయణ, వెంకటస్వామి, నాగరాజు, సుబ్బారావు, రాజశేఖర్, తదితర నియోజకవర్గ నాయి బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగికి ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం



చీరాల : 20 సంవత్సరాలు అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చేసిన ఆర్మీ ఉద్యోగి షేక్ జిలానీ కి శనివారం ఘన సన్మానం చేశారు. చీరాల మండలం దేవాంగపురి లోని శివాలయంలో, బట్టా మోహన రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ సందరరేగా ట్రస్ట్ చైర్మన్ బట్టా మోహనరావు మాట్లాడుతూ, దేశ రక్షణ లో భాగంగా, 20 ఏళ్ళ పాటు విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించి, అటు అధికారులు, ఇటు ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి జిలానీ అని కొనియాడారు. యువ పారిశ్రామికవేత్త ఆరే శివారెడ్డి చేతుల మీదుగా ఈ సన్మానకార్యక్రమం నిర్వహించారు. బట్టా మోహనరావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, జరుగుతున్న సామాజిక సేవా కార్యక్ర మాలలో భాగంగా, శనివారం కావడంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుత్తి పరం జ్యోతి, రోహిణి కుమార్, అవినాష్, సీతారామయ్య, వాలేశ్వరారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కమిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అ తిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యా ర్డ్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను , రైతు లు ఎదుర్కొంటున్న సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు , ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభి వృద్ధికి - పరిపాలన విభాగానికి సంబంధించిన పలు అజెండా అంశాలను ఆమోదించారు. ఈ సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరా వు , వైస్ చైర్మన్ గోనెల సీతారామయ్య , కమిటీ స భ్యులు , సూపర్ వైజర్ , సెక్రటరీ మరియు యార్డ్ సి బ్బంది పాల్గొన్నారు.

## రివ్యూ సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 05: కృష్ణాజిల్లా, గుడివాడ డివిజన్ పరిధిలో నవరత్న పథకాల అమలు పురోగతిపై గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీను కుమార్ నిర్వహించిన రివ్యూ సమావేశంలో ,పలు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నవరత్నాల పథకాలను అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పథకాల అమలు నివేదికలను అధికారులు తమ వద్ద సిద్ధంగా ఉంచుకోవాలని ఆర్డీవో శ్రీను కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగానే గుడివాడ డివిజన్ వ్యాప్తంగా నవరత్నాల పథకాలు అమలు అవుతున్నాయని ఆర్డీవో శ్రీను కుమార్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తాడితోట నుండి కంబాల చెరువు రోడ్డు పునఃనిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీ మార్గాని భరత్ రామ్



రాజమహేంద్రవరం సిటీ, ఆంధ్రసింహం ప్రతినిధి:రాజమండ్రి తాడితోట నుండి కంబాలచెరువు వరకు రోడ్డు పునఃనిర్మాణ పనులను ప్రారంభించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ ఈ సందర్భముగా రాజమండ్రి ఎం పి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ రాజమండ్రి నగరాన్ని మంచి నగరం గా రూపుదిద్దే విధముగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇప్పటికే పలు వార్డులలో పనులు ప్రారంభ దశలో ఉన్నాయని త్వరితగతిన పూర్తిచేసే విధముగా నగరపాలక సంస్థ ప్రణాళికలను తయారు చేసారని తెలిపారు.చంద్రబాబు పోలవరం బ్యారేజీ కడదామనే భ్రమలో ఉన్నారు. అందుకే పోలవరం బ్యారేజీ అంటున్నారు. మేము కడుతుంది పోలవరం ప్రాజెక్టే .దీనిపై ఏవరితోనైనా ఓపెన్ డిబెట్ కు సిద్ధం, ఒక్క క్యూసెక్కు నీరు చుక్క తగ్గకుండా నీరు స్టోరేజ్ చేస్తాం,చంద్రబాబు తప్పిదాలు కారణంగా డయాఫ్రం వాల్ పునర్నిర్మాణం చేయాల్సి వస్తుంది. రాజమండ్రి నగరంలో 35 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం చేయబోతున్నాము.రెండు నెలల్లో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తాం.రాజమండ్రి మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణానికి రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం.80 లక్షల రూపాయల వ్యయంతో తాడితోట నుండి కంబాలచెరువు వరకు రోడ్డు పనులను ఒక వారంలోపల పూర్తి చేసే విధముగా సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. దీని వలన ప్రజలు ఎక్కువ ఇబ్బంది పడకూడదని ఎం.పీ భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల కార్పొరేషన్ చైర్మన్ సంకిస భవాని ప్రియ, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మాజీ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ పాలిక శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు మింది నాగేంద్ర, అజ్జరపు వాసు, యువజన విభాగ కార్యదర్శి గుర్రం గౌతమ్,15 వ వార్డ్ ఇంచార్జి మత్తాల వినోద్, నగర బీసీ సెల్ చైర్మన్ మజ్జి అప్పారావు, సప్పా ఆదినారాయణ, రొక్కం త్రినాథ్, పీత రామకృష్ణ, నిరీక్షణ జేమ్స్, షేక్ హసీనా, వట్టికూటి కృష్ణవేణి, రాజమౌళి సూపర్ సిక్స్టీ టీం, రేగుళ్ల బాల శ్రీధర్, మరియు వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు, నాయకులు మరి యు రహదారుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదనరావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతి గాంచేలా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే అంబటి



నత్తెనపల్లి: ( దేవరంపాడు, రాజుపాలెం) ప్రజాపాలన :అనేక ప్రత్యేకతలు కలిగిన నేతి వెంకన్న స్వామివారి ఆలయాన్ని రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతిగాంచేలా అభివృద్ధి చేస్తామని, ఇందుకు రూ. కోటిల నిధులు మంజూరు చేస్తున్నామని దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు లివెల్లంపల్లి శ్రీనివాసరావులి పేర్కొన్నారు. శనివారం రాజుపాలెం మండలంలోని దేవరంపాడు గ్రామంలోని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, స్వామివారి తిరుణాళ్ల వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి వెల్లంపల్లి, ఎమ్మెల్యే అంబటి, పర్యావరణ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ లిగుబ్బా చంద్రశేఖర్‌లి లను సాదరంగా స్వాగతించారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్నానాల ఘాట్ , ఘాట్‌రోడ్డు తదితర అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. అంబటి సంకల్పానికి సహకరిస్తాం: మంత్రి వెల్లంపల్లి. ఈ సందర్భంగా మంత్రి వెల్లంపల్లి శ్రీనివారావు మాట్లాడుతూ గతంలోఈ దేవాలయాన్ని సందర్శించానన్నారు. కొద్ది రోజుల్లోనే అంబటి ఆధ్వర్యంలోఆలయం వద్ద వసతులు, వనరులు దాతల సహకారంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. మత్స్యావతారంలో దర్శనమిచ్చి, నేతి వెంకన్నగా, పల్నాటి తిరుమలగా భాసిల్లుతోన్న ఈ ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. పురాతన ఆలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు కృషిచేస్తున్నామన్నారు. అంబటి సంకల్పానికి సహకరిస్తా దేవాదాయ శాఖ నుండి ఆలయ అభివృద్ధి పనులకు రూ. కోటి మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.

**రోజూ భక్తులు వచ్చేలా అభివృద్ధి చేయడమే లక్ష్యం: అంబటి**

శాసనసభ్యులు అంబటి రాంబాబు మాట్లాడుతూ సుమారు 200ల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన నేతి వెంకన్న స్వామి వారి తిరుణాళ్ల ఎక్కడా లేని విధంగా 4,5 శనివారాలపాటు జరగడం ఇక్కడ ప్రత్యేకతన్నారు. గతంలో తిరుణాళ్ల సమయంలో మాత్రమే భక్తులు వచ్చేవారని, అలా కాకుండా రోజూ భక్తులు వచ్చేలా అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ,సంతృప్తి చెంది తిరుణాళ్ల వేడుకలను, అభివృద్ధి పనులను ప్రారంభించి దేవాదాయ శాఖ నుండి రూ.కోటి నిధులను మంజూరు చేసిన మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. నిధులను పారదర్శకంగా ట్రస్టద్వారా ఖర్చుచేసి సద్వినియోగం చేస్తామన్నారు.అనేక మంది దాతలు ట్రస్టుగా ఏర్పడి రూ.13.50 లక్షల విరాళాలు ఇచ్చారన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్ధం తాటాకు పందిళ్లలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మంత్రి, ఎమ్మెల్యే , పర్యావరణ కార్పోరేషన్ చైర్మన్ ఇతర నాయకులు భక్తులతో కలిసి భోజనం చేశారు.వారితో పాటు ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి, జడ్‌పిటిసి దొంతిరెడ్డి సునీత రెడ్డి , జూనెబోయిన హరీష్, ఆలయ కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, కన్వీనర్లు ఏపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం రావు మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ట్రస్ట సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈనెల 12వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో ఉద్దరాజు ఆనంద రాజు పౌండేషన్ పర్యవేక్షణలో భీమవరం కొవ్వాడలోని ఆనంద గ్రౌండులో సాయంత్రం 6 గంటలకు తిరుమల శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచరును శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆవిష్కరించారు. ముందుగా టిటిడి స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం జరుగుతుందని, సాయంత్రం టిటిడి నుంచి వచ్చిన వేద పండితులచే సంప్రదాయ బద్దంగా సుమారు10 వేల మంది భక్తుల సమక్షంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తిరుమల నుంచి వచ్చిన ప్రసాదాన్ని 10 వేల మంది భక్తులకు అందిస్తామని తెలిపారు. ఈనెల10, 11వ తేదీల్లో ఆనంద పంక్షన్ హాల్లో భగవద్గీత యజ్ఞంలో భాగంగా టీటీడి వారి నాధనీరాజనం కార్యక్రమంలో భాగంగా 18 నెలలు శ్రీమద్భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉద్దరాజు ఆనంద పౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు తెలిపారు. తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రొపెసర్ కుప్పా విశ్వనాథశర్మ చే భగవద్గీత 108 శ్లోకాలకు విశ్లేషణ అందిస్తారని భక్తులందరూ పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఉండి నియోజవర్గ వైసిపి ఇన్చార్జి గోకరాజు రామం, ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, ఉద్దరాజు రామకృష్ణంరాజు, ఆనంద కృష్ణరాజు, తోట బోగయ్య, కొపర్తి వీరరాఘవులు, సీరియాల సూర్యనారాయణ మూర్తి, దాయన చంద్రాజి, అల్లూరి నాగవల్లి, పాలవెల్లి మంగ, వేంద్ర విజయదుర్గ కానుబోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే గ్రంధి




భీమవరం, మార్చి 5 (ప్రజాపాలన ప్రతినిధి) పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా స్థానిక బైపాస్ రోడ్డులో 2 కోట్ల 20 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి మరియు బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం 12వ వార్డులోని అంబేద్కర్ నగర్ ముగ్గువారిపేట వద్ద రూ 9 లక్షల 90 వేల నిధులతో నిర్మించిన వార్డు సచివాలయాన్ని ప్రారంభించారు. 33 వ వార్డులో శ్రీరాంపురం వంటకాలవ వద్ద రూ 20 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ డ్రైన్, కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. 32 వ వార్డులో రూ 31 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, రూ 11 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్, ఆర్.సి స్లాబ్ కల్వర్టుకు శంకుస్థాపన చేశారు అదే వార్డులో రూ 12 లక్షల నిధులతో మునగాల నరసింహమూర్తి ఇంటి నుండి ప్రశాంతినగర్ వరకు నిర్మించే సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేశామని అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని కాంట్రాక్టర్లకు బిల్లులను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని అన్నారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు ముందుకురావాలని అన్నారు. వన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్ లలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నవారు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వార్డులలోని మారుమూల ప్రాంతాలను కూడా గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో కూడా రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏసురాజు, కొండేటి సుధాకర్, కైలా పాండు, రౌతు శ్రీను, చింతలపాటి సుబ్రహ్మణ్య రాజు, ముత్యాల రామారావు, కొప్పర్తి వీర రాఘవులు, సిరియాల సూర్యనారాయణమూర్తి, తోట భోగయ్య, ముద్దల కరుణ కుమార్, చిగురుపాటి సందీప్, కందగట్ల ఎడ్వర్డ్, పాలవెల్లి మంగ, వేంద్ర విజయదుర్గ,ఆకులసుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెసు పార్టీ లో భారీ చేరికలు




నరసరావుపేట.ప్రజాపాలన : పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలంలోని దొడ్లేరు గ్రామం నుండి సుమారు 70 మంది పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి %౦ఎ%. జానీ ఖాజావలి ఆధ్వర్యంలో నరసరావుపేట( పల్నాడు) జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇంచార్జీ పమిడి నాగేశ్వరరావు. ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమానికి లో అధ్యక్షతన పల్నాడు డి సి సి ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని 70 మంది ని కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండవా లు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేసే దాకా విశ్ర మించేది లేదని ,కాంగ్రెస్ కార్యకర్తలు అంతా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. డిజిటల్ మెంబర్ షిప్ కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు ను పెంచాలని సూచించారు. పార్టీ లో చేరిన నాయకులు కు, కార్యకర్తల కు అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామాంజనేయులు (అంజి), ఉప్పాల లక్ష్మి నారాయణ, బత్తుల పెదఏడుకొండలు , సిద్ధాంతి శివ, బత్తుల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, బత్తుల చిన్న ఏడు కొండలు, ఉప్పు రామకృష్ణ, చల్ల గోవర్ధన, బత్తుల ముత్యాలు, గొడ్డెల్ల వెంకటేశ్వరరావు, ఉప్పు ఏసు బాబు, సత్యనారాయణ, బత్తుల ఆంజనేయులు, బత్తుల శివ వెంకటేశ్వరరావు, చల్ల రవి, రాయన్ రవి, ఉప్పు కృష్ణ ,బత్తుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తో మర్యాదగ పూర్వకంగా భేటీ అయిన సిఐ రమేష్



మైలవరం మార్చ్ 5 ప్రజాపాలన ప్రతినిధి:మైలవరం సిఐ గా బదిలీ పై వచ్చిన రమేష్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం నాడు జి కొండూరు మండలం వెలగలేరు లో ఓ కార్యక్రమంలో ఉన్న ఎ మ్మెల్యే కృష్ణ ప్రసాదుని మర్యాద పూర్వకంగా కలిశా రుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కో సం పనిచేయాలని సమర్థుడైన అధికారిగా పేరు తె చ్చుకోవాలని సూచించారు. అనంతరం నాయకులను ప్రజా ప్రతినిధులను పరిచయం చేశారు.

# అన్ని వర్గాలకు ప్రభుత్వ సాయం: అంబటి

సత్తెనపల్లి:ప్రజాపాలన : వివక్షతలులేని సంక్షేమం, కక్ష్యసాధింపుల్లేని రాజకీయం, అన్ని వర్గాలకు నేరుగా , పారదర్శకంగా ప్రభుత్వసాయం అందిస్తున్న ఘనత ఒక్క జగన్‌మోహనరెడ్డికే సాధ్యమైందని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 23, 24 వార్డుల కౌన్సిలర్‌లు ఆకుల రమేష్, అచ్యుత శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో డస్ట్‌బిన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో స్వచ్ఛతలో జిల్లాలోనే ముందువరుసలో ఉండేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. దాతల సహకారంతో డస్ట్‌బిన్‌లను అందించి, తడిపొడి చెత్తపై నేరుగా గృహిణిలులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యర్థాలను నిర్వహించాల్సిన, వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాల్సిన ఆవస్యకతను ఆయన మహిళలకు స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. ఈ రెండు వార్డుల పరిధిలో అమల్కెన సంక్షేమపథకాల లబ్దిదారుల సంఖ్యను వివరించారు. కమీషనర్



షమ్మి మాట్లాడుతూ స్వచ్ఛత, పారిశుద్యం, వ్యర్థాల నిర్వహణపై మన శాసనసభ్యుల వారు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారని వివరించారు. మరే నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు ఇంత బాధ్యతగా, చిత్త శుద్ధితో నిర్వహించడం లేదన్నారు. డస్ట్‌బిన్‌లను సైతం ప్రభుత్వ నిదులతో కాకుండా దాతల సహకారంతో అందిస్తున్నారని వివరించారు. అనంతరం డస్ట్‌బిన్‌ల పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన దాతలను ఘనంగా సత్కరించి, సన్మానించారు. 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్ తన నెలవారీ గౌరవ వేతనాన్ని అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న యక్కల శివకు శాసనసభ్యుల వారి చేతుల మీదుగా అందించారు. అచ్యుత ప్రతినెలా చేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని అంబటి ప్రత్యేకంగా ప్రశంసించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## కుల అహంకారం ప్రదర్శించిన సినీ నటుడు మోహన్ బాబు

**బి సి సేన జిల్లా అధ్యక్షులు దొమ్మేటి స్వర్ణ కుమార్**



రాజమండ్రి( సిటీ) ప్రజాపాలన పాలన : బీసీ సేన తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దొమ్మేటి స్వర్ణ కుమార్ మీడియాతో మాట్లాడుతూ బీ.సీల సామాజిక వర్గం లో ఒకరయిన నాయిబ్రాహ్మణ సోదరులని సినీ నటుడు మోహన్ బాబు దుర్భాషలాడటం చాలా దారుణమైన వైఖరి అని , ఆ సోదరుడిని మోహన్ బాబుతో పని చేయించుకుంటూ ఎంతో అందంగా చూపించి వినయముగా ఎన్నో సంవత్సరాల బట్టి పని చేస్తున్నా ఆ సోదరుడిని ఒకరోజు లేటుగా వచ్చాడని నెపంతో దుర్భాషలాడి మంగళ్ నా కొడకా అని సంబోధించి ఎంతో వైకల్యాన్ని తెలిపి మళ్ళీ తిరిగి అక్రమ కేసులు పెట్టి తనపై కక్ష సాధింపు చర్యలను చేస్తుంటే ఇక్కడ బీసీ సేన చూస్తూ ఊరుకోదు అని తీవ్రంగా ఖండిస్తూ ఆ సోదరుడికి బీసీలకు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు మరియు బీసీ సేన రాష్ట్రమంతా కదిలి వెళ్లి సినీ నటుడు మోహన్ బాబు ఇల్లు ముట్టడిస్తామని ,ఉపేక్షించేది లేదని తెలియజేస్తున్నామని హెచ్చరించారు.

## ఎన్ సి సి నేవి క్యాండెట్ లకు 'సి' సర్టిఫికెట్ ఎగ్జామ్



విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి: ఈరోజు ఆంధ్ర లయోలా కళాశాలలో సి సర్టిఫికెట్ ఎగ్జామ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. ఎనిమిదవ నావెల్ యూనిట్ కు చెందిన ఎన్సీసీ నేవీ క్యాడెట్లు ప్రాక్టికల్ పరీక్షలు 59 మంది ప్రాక్టికల్ పరీక్షకు హాజరైనారు. ఈ ప్రాక్టికల్ పరీక్షకు( కెప్టెన్ 4 ఆంధ్ర నేవి మెడికల్ యూనిట్) పర్యవేక్షణలో జరుగుతున్నాయి. డ్రిల్ టెస్ట్ , వెపన్ ఓపెనింగ్ మరియు షిప్ మోడలింగ్ కు సంబంధించిన అంశాలపై ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరిగాయి. ఈ పరీక్షలు శనివారం మరియు ఆదివారం జరుగనున్నాయి అని 'సి' సర్టిఫికెట్ పొందడం వలన ఎన్ సి సి క్యాండెట్ మంచి ఉద్యోగ అవకాశాలు పొందుతారని ఆకురాతి వెంకటేష్ (సబ్ లెఫ్ట్యునెంట్) ఎనిమిదవ ఆంధ్ర నేవి ఏ ఎన్ ఓ తెలిపారు. మేరీస్ స్టెల్లా కళాశాల ఆఫీసర్ ఆన్ డ్యూటీ వున్నం స్వప్న, ఆంధ్ర లయోలా కళాశాల ఇన్చార్జి సుబ్బారెడ్డి, మరియు 80 59 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. మరియు ఎనిమిదవ ఆంధ్ర నేవి అధికారులు రాము సేమ్ యుగంధర్ రామ్మోహన్ తదితరులు పరీక్షలను నిర్వహించగా ఆంధ్రా లయోలా కాలేజ్, మేరీస్ స్టెల్లా , పి.బి సిద్ధార్థ కళాశాలల ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం




రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి :మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశం పురోగతి చెందుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు తానేటి వనిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం రాజమండ్రి లోని ఎ.కె.సి కళాశాల ప్రాంగణంలోని రోటరీ రివర్ సిటీ హాల్ లో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు డా.అద్దంకి రాజా యోనా నేతృత్వంలో, స్వర్ణాంధ్ర ఓల్డ్ ఏజ్ హెూం వ్యవస్థాపకుడు డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఏర్పాటయ్యింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశాభివృద్ధి లో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలు బాగా చదువుకుని అందరితో పోటీ పడాలని ఆకాంక్షించారు. రాజమండ్రి ఎం.పి. మార్గాని భరత్ రాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. వాటిని అందిపుచ్చుకుని ప్రగతి సాగించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళల పాత్ర కీలకం అన్నారు. ప్రపంచ దేశాల మహిళలకు భారతీయ మహిళలు ఆదర్శమని కొనియాడారు. అనంతరం విభిన్న రంగాల్లో ప్రతిభావంతులైన 17 మహిళలకు, మహిలాభివృద్ధికి కృషిచేసే 3 సంస్థలకు విమెన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె.రత్న కుమారి, అంతర్జాతీయ వాస్తు కన్సల్టెంట్ డాక్టర్ కె. వి. రెడ్డి, ఓంశ్రీ సెక్యూరిటీ సర్వీసుల అధినేత డాక్టర్ ఎస్.కె. వలి, సంరక్ష సొసైటీ అదినేత డాక్టర్ బి.ఆర్. సుశీల్ కుమార్, అఖిల భారత బీసీ సమైక్య వ్యవస్థాపకుడు డాక్టర్ సత్యవాడ శ్రీనివాసు, సామాజిక ఉద్యమనేత మేదర సురేష్, పర్యావరణ వేత్త చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై అవగాహన సదస్సు



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మండపేట రూరల్ సిఐ శివ గణేష్, ఆలమూరు ఎస్సై ఎస్ శివప్రసాద్ లు తెలిపారు జిల్లా ఎస్పి ఎం రవీంద్ర బాబు ఆదేశాల మేరకు శనివారం ఆలమూరు మండలం జొన్నాడ అవుట్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారుల పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,తమయెక్క వాహనానలకు సంబంధించిన పత్రాలను అన్నియూ తమ వద్ద తప్పనిసరిగా ఉండాలని,వేగం కన్నా ప్రాణం మీన్న అని,అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హైవే పోలిస్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నిక



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి ): నూతన న్యాయవద సంఘం భవనము నందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాను తేజ, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ అధ్యక్షతన లీగల్ సెమినార్ జరిగినది. ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ జి అన్వర్ బాషా అలాగే నాల్గవ అదనపు జిల్లా జడ్జి శ్రీ జి రాంగోపాల్ , విశిష్ట అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి తౌషీఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.ప్రొసీజర్ లా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, వారసత్వ చట్టాలు,ఇండియన్ పీనల్ కోడ్,క్రిమినల్ చట్టాలు,సివిల్ యాక్ట్ లా గురించి వివరించారు. పలు చట్టాల పై న్యాయ వాదులకు విశ్లేషణ జరిపినారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా గుంటూరు జిల్లా బార్ కౌన్సిల్ మెంబెర్స్ అయినటువంటి వట్టిజోన్నల బ్రహ్మరెడ్డి,సోమసాని బ్రహ్మానందం రెడ్డి, రోళ్ల మాధవీ,అలాగే గుంటూరు బార్ అసోసియేషన్ ఫెడరేషన్అధ్యక్షులు శివ నాగేశ్వరరావు గారు, బెంచ్ అండ్ బార్ రిలేషన్ గురించి వివరించారు. జూనియర్ న్యాయ వాదులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు,శ్రీను నాయక్,అశోక్ బాబు, ఎం ఎన్ ప్రసాద్,చెన్నకేశవ రెడ్డి, పీ జె లుక,అరే సామ్రాజ్యం, పోలీసులు,కోర్టు సిబ్బంది, గుమస్తాలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సందేహాలు రాష్ట్ర ప్రభుత్వం తీరుస్తుందా !



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి:15 రోజులకో సారి నిధులు ఇవ్వాలని కోరిన ముఖ్యమంత్రి అభ్యరన ఆశ్యస్పదం . పోలవరం ప్రాజెక్ట్ ప్రారంభం నుండి ఒకటే మాట నిర్వాసితుల పరిహారం పెంచాలంటు కాలక్షేపం మాటలు ,కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ కు నిధులు జారి చేయటం, రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చూపటం వట్టి మాటలే.గత 20 ఏళ్లుగా ఒక ఏడాదిలోపు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే మోస పూర్తి మాటలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు వింటుండటం దురదృష్టం. బిజెపి ఆంధ్ర రాష్ట్రం పై విషం కక్కటం.ఏపి సర్కార్ కాలయాపన పాలన సాగించటం ఈ రెండు పరిపాటే ఈ తరహా పార్టీలను నమ్మి ఓట్లు వేసే ఓటర్లు వున్నంత కాలం ఏపి అభివృద్ధి చెందటం కష్ట సాధ్యమే .ప్రత్యేక హెూదా, విభజన హామీలు,ఒకే రాష్ట్రం,ఒకే రాజధాని, 13 జిల్లాల అభివృద్ధి, యుద్ధప్రాతిప్రదికన సాధించాలి అంటే. ఏపిలో ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ వేదికను ముక్తకంఠంతో ప్రజలు కోరుకోవాలి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మా ప్రతినిధి తో మాట్లాడారు.

## శ్రీ నేతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ప్రజాపాలన :నకరికల్లు మండలములోని దేవరంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నేతి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాజేటి సాంబశివ రావు , సానికొమ్ము కోటిరెడ్డి , ఇంజినీర్ కమలాకర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు పాలపర్తి వెంకటేశ్వర రావు , శివా చౌదరి , నాగార్జున , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## అసోసియేషన్ సభ్యులు ఐక్యమత్యంగా ఉంటే అభివృద్ధి సాధిస్తారు: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట రిఫ్రిజిరేటర్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి .శనివారం నరసరావుపేట పట్టణంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన నరసరావుపేట రిఫ్రిజిరేటర్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటే అంతా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఇంట్లో రిఫ్రిజిరేటర్ తో పాటు ఏసీలు కూడా ఉంటున్నాయి అన్నారు. ఎండాకాలం వస్తే వినియోగం ఎక్కువగా ఉంటుంది అన్నారు. త్వరలోనే జిల్లా కార్యాలయాలు నరసరావుపేట రానున్న తరుణంలో ప్రతి కార్యాలయంలో ఏసీ ఉంటుంది అన్నారు. భవిష్యత్తులో చాలా మందికి ఉపాధి దొరికే అవకాశాలు మెండుగా ఉన్నాయి అన్నారు. అసోసియేషన్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజేటి సాంబశివ రావు , సానికొమ్ము కోటిరెడ్డి , ఇంజినీర్ కమలాకర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు పాలపర్తి వెంకటేశ్వర రావు , కారుమంచి మీరా వలీ , శివా చౌదరి , నాగార్జున , తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిడేటడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లి లిపునరుద్ధరణకు ఎంపీ జీవీఎల్ హామీ

**ఏపీయూడబ్ల్యూజే బృందం వినతి**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: మార్చి 5: అక్రిడిడేటడ్ జర్నలిస్టుల రైల్వే పాస్ మంజూరుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ జివిఎల్ నరసింహారావు హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గత రెండేళ్లుగా రైల్వేశాఖ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను నిలిపివేసింది. ఈ విషయమై శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో కలిసిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ఆయన కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో మాట్లాడారు. ఈమేరకు రైల్వే పాసులు మంజారు చేసేందుకు తగు చర్యలను చేపట్టమని కేంద్రమంత్రిని ఆయన కోరారు. తాను కూడా ఢిల్లీ వెళ్లి మరోసారి రైల్వే మంత్రితో స్వయంగా చర్చించి చర్చించి పాసుల పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఐజేయూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు రావు, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దారం వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్ టి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలోని,చిల్లకల్లు రోడ్డు ఎస్టీ హాస్టల్ పక్క న సుమారుగా కోటి ఇరవైది లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న హైస్కూల్ స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఏ కుటుంబం ఆర్థికంగా వృద్ధి చెందాలి అన్న ఆ కుటుంబం లో ఎవ్వ రో ఒకరు ఉన్నత విద్యా అవలంభించాలని అటువం టి విద్య పేదలకు అందుబాటులో ఉండాలన్న లక్ష్యం తో నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది తెలియజేసారు. త్వరలో స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అవుతా యని తెలిపారుఈ కార్యక్రమంలో చిల్లకల్లు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంకళమ్మ తల్లి గుడి వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



కారంపూడి..మార్చ్05...ప్రజాపాలన.. ప్రతినిధి :మేజర్ పంచాయతీ కారంపూడిలోని పల్నాటి ఆరాధ్య దైవమైన అంకళమ్మ తల్లి దేవాలయం వెనుక బజార్ సీసీ రోడ్డు పనులకు సంబంధించి శనివారం గ్రామ సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన పనులను చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా పరిషత్ సభ్యులు షేక్. షఫీ ఇతర వైసీపీ నాయకులు కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పనులను చేపట్టారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్డు అద్వాన్న స్థితిలో ఉందని అంకళమ్మ తల్లి భక్తుల అవసరాలను గుర్తించి ఈ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టక మొట్టమొదటి రోడ్డు ఈ రోడ్డును వేయాలని నిర్ణయించుకోవటంతో పనులను ప్రారంభించటం జరిగిందని సర్పంచ్ తెలిపారు. అనంతరం రోడ్డు పనులను ప్రారంభించి సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు. ఒకటవ వార్డులోని అద్వాన్నంగా ఉన్న రోడ్డు పనులను ప్రారంభించటం జరిగిందని అతిత్వరలోనే ఆ రోడ్డులను కూడా సిమెంట్ రోడ్లుగా మారుస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ లు బొమ్మిన. సావిత్రి అల్లయ్య, షేక్. అబ్దుల్ ఆరిఫ్, వేముల. లింగయ్య, కోఆప్షన్ సభ్యులు అంతరగడ్డ ఏసోబు, పంచాయతీ ఉపసర్పంచ్ సురే. అంకారావు, వైసీపీ నాయకులు షేక్. అక్బర్ జానీ భాషా, పాతూరి. రామిరెడ్డి, బొమ్మిన. అల్లయ్య, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ. శ్రీను, షేక్. బజాజ్ మీరా, కాల్వ. ప్రభుదాసు, పంచాయతీ వార్డు సభ్యులు పాఠన్. జానీ, తంగెడ. జానీ భాషా, సయ్యద్. సాజన్, కాలే. రాంబాబు, గిల్లా. కాశీ, అంకళమ్మ తల్లి ఆలయ పూజారి వాసు, ఆ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొవ్వ మండలం కూచిపూడి లోఏటీఎం చోరీకి విఫలయత్నం




పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి5: కూచిపూడి గ్రామంలోని ఎస్బిఐ ఎటిఎం చోరికి దుండగుల యత్నం. అలారం మోగడంతో పరారైన దుండగులు,ధ్వంసమైన ఏటీఎం మిషన్. నగదు రాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న బ్యాంక్ సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కూచిపూడి పోలీసులు.

## శనీశ్వర స్వామి దేవాలయానికి విరాళాలు



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాల లోని మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా నిర్మాణమవుతున్న శ్రీశనీశ్వర స్వామి దేవస్థానమునకు గడిచిన ఏడు రోజులలో దేవస్థానం వద్దకు వచ్చి ఇచ్చిన విరాళములు రెండు లక్షల 3 వేల 2 వందల 23 రూపాయలని ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి పరమేశ్వర రావు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాము ,ఉపాధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, శాసనాల నాగేశ్వరరావు కార్యదర్శి పి తేజ కుమార్, సహాయ కార్యదర్శులు సిహెచ్ రమేష్ బాబు ,కోశాధికారి కామిశెట్టి గురువులు పాల్గొన్నారు.



# రెస్టారెంట్ ఓపెన్ చేసిన నాగ చైతన్య



యువ సామ్రాట్ నాగచైతన్య మంచి నటుడే కాదు అంతకు మించి బిజినెస్ మెన్. సినిమాల్లోకి రాకముందే బిజినెస్ స్టడీస్ ని పూర్తిచేసారు. ఆ విషయాన్ని నాగార్జున పలు ఇంటర్వ్యూలో సైతం రివీల్ చేసారు. చైతన్య చాలా తెలివైన వాడని..బాగా చదువుకున్నాడని...తన బిజినెస్ ఐడియాలు చాలా ఇన్నో వేటివ్ గా ఉంటాయని చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇష్టంతో సినిమాల్లోకి వచ్చినా...బిజినెస్ చేయాలన్న ఆశలు తనకుండేవని కింగ్ మాటల మధ్యలో అనేవారు. అయితే ఇప్పుడా సమయం వచ్చేసింది.తాజాగా చైతన్య రెస్టారెంట్ బిజినెస్ లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్లోని షోయూ అనే ఓ రెస్టారెంట్ ని ప్రారంభించారు. క్లౌడ్ కిచెన్ విధానంలో ఇది పనిచేస్తుంది. అత్యుత్తమ ఆసియా వంటకాలన్ని ఇక్కడ మీకు దొరుకుతాయి అంటూ చైతన్య హైదరాబాద్ ప్రజలకు కొత్త వంటకాల్ని పరిచయం చేస్తున్నారు. స్విగ్గీ ద్వారా ఈ వంటకాలన్ని ప్యాకింగ్ రూపంలో ఇంటికి పార్శిల్ చేయబడతాయి. పర్యా వరణ పరిరక్షణ ధ్యేయంగా ఈరకమైన వెసులు బాటునే కల్పిస్తున్నారు.లైవ్ లో కూర్చుని తినే వెసులుబాటు ఇంకా కల్పించినట్లు లేదు. ప్రస్తుతం కోవిడ్ నేపథ్యంలోనే ఆ రకమైన వెసులుబాటు కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి చైతన్య తను అనుకున్న బిజినెస్ రంగం వైపు కూడా తొలి అడుగు పడింది. నెమ్మదిగా తెలుగు రాష్ట్రాలు సహా మెట్రో పాలిటన్ సిటీస్ లో తన వ్యాపారాన్ని విస్తరించడమే ముందున్న టార్గెట్. రెస్టారెంట్ రంగంలో స్థిరపడితే తదుపరి బిజినెస్ ల వైపు చైతన్య అడుగులు పడే అవకాశం ఉంది. ఇక చైతన్య సినిమాల విషయానికి వస్తే ఇటీవలే ప్రస్తుతం విక్రమ్.కె. కుమార్ దర్శకత్వంలో థాంక్యూలో నటిస్తున్నాడు. మనం తర్వాత విక్రమ్ తో పనిచేయడం రెండవ సారి. అదే దర్శకుడితో దూత అనే వెబ్ సిరీస్ కూడా చేస్తున్నాడు. ఇటీవలే లవ్ స్టోరీ బంగార్రాజు చిత్రాలతో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

# సెట్ వర్క్ స్టార్ట్ చేసుకున్న ప్రభాస ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్



ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా పలు భారీ సినిమాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి వీటిలో మొదటగా దర్శకుడు రాధ కృష్ణ తో చేసిన భారీ సినిమా “రాధే శ్యామ్” రిలీజ్ కి రెడీగా ఉండగా బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఓంరౌత్ తో చేసిన భారీ సినిమా “ఆదిపురుష్” కూడా షూటింగ్ కంప్లీట్ అయ్యి కొత్త రిలీజ్ డేట్ ని కూడా ఫిక్స్ చేసుకుంది.మరి ఇదిలా ఉండగా ప్రభాస్ లైనప్ లో మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ యాడ్ అవుతున్నాయి. మరి వీటిలో దర్శకుడు మారుతితో ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇది ఒక కామెడీ అండ్ హారర్ బ్యాక్ డ్రాప్ లో చేస్తున్న సంగతి తెలిసిందే.మరి ఇప్పుడు దీనిపై ఇంకో ఇంట్రెస్టింగ్ బజ్ ఒకటి వినిపిస్తుంది. ఇప్పుడు ఈ సినిమాకి గాను సెట్ వర్క్ ని మేకర్స్ స్టార్ట్ చేశారట. అందులో భాగంగానే మొదట హైదరాబాద్ లో భారీ సెట్టింగ్ ని వేస్తున్నారని తెలుస్తుంది. అలాగే ప్రభాస్ కూడా ఈ సినిమాపై రీసెంట్ గా క్లారిటీ కూడా ఇచ్చాడు.

# పవన్ ఫ్యాన్స్ కి తమన్ క్రేజీ న్యూస్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ – రానా దగ్గుబాటి తొలి సారి కలిసి నటించిన క్రేజీ మల్టీస్టారర్ మూవీ భీమ్లానాయక్. సాగర్ కె. చంద్ర డైరెక్ట్ చేసిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచలనాలు సృష్టిస్తోంది. చాలా రోజుల తరువాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మాసీవ్ పాత్రలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించిన చిత్రం కావడంతో అభిమనులు థియేటర్ల వద్ద జాతర వాతావరణాన్ని క్రియేట్ చేశారు. మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ అయ్యప్పనుమ్ కోషియుమ్ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్ర కథతో పవన్ ఇమేకు తగ్గట్టుగా మార్పులు చేశారు.రానా పాత్రని తగ్గించి పవన్ పాత్రని పెంచేశారు. అంతే కాకుండా మలయాళ వెర్షన్ లో ఇద్దరు హీరోలు. కానీ తెలుగు వచ్చే సరికి పవన్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని కథలో మార్పులు చేశారు. దీంతో ఈ మూవీ పవన్ సినిమాగా మారిపోయింది. అయితే టైటిల్ లో రానా పేరు లేకపోయినా పోటా పోటీగా పవన్ పో పోటీపడి నటించిన తీరు రానా అభిమానులకు ఊరటకలిగించింది. సినిమాలో పవన్ – రానాల మధ్య వచ్చే సన్నివేశాల్లో పతాక ఘట్టాల్లో ఇద్దరి మధ్య సాగే ఫైట్ ఇరువురి అభిమానుల్ని ఆకట్టుకుంది.దీంతో థియేటర్ల వద్ద అభిమానుల జాతర మొదలైంది. ఇప్పటికే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టిస్తున్న భీమ్లానాయక్ వసూళ్ల పరంగా సరికొత్త మార్కుని క్రియేట్ చేయబోతోంది. త్వరలోనే ఈ మూవీని హిందీలోనూ మేకర్స్ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. శుక్రవారం భీమ్లానాయక్ హిందీ వెర్షన్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఇప్పటికే తెలుగులో సంచలనాలు సృష్టిస్తున్న ఈ మూవీ త్వరలోనే హిందీలోనూ హల్ చల్ చేయడానికి రెడీ అయిపోతోంది.బి4యు ఫిలింస్ గ్రాండ్ మాస్టర్ బ్యానర్స్ పై సునీల్ షా రాజ సుబ్రహ్మణియన్ సంయుక్తంగా హిందీలో విడుదల చేస్తున్నారు. రీసెంట్ గా విడుదల చేసిన ట్రైలర్ రిలీజ్ తో అప్పుడే భీమ్లానాయక్ హంగామా హిందీలో మొదలైంది. ఇదిలా వుంటే శనివారం తమన్ పవన్ అభిమానులకు క్రేజీ అప్ డేట్ ఇచ్చారు. ఇటీవల భీమ్లానాయక్ టైటిల్ సాంగ్ డీజే వెర్షన్ ని విడుదల చేసిన తమన్ ఈ సారి ర్యాప్ సాంగ్ ని వదల బోతున్నాడు. ఇదే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించి అభిమానులకు సర్ ప్రైజ్ ఇచ్చారు. నుదిటిపై నిలువు బొట్టు పెట్టుకుని ఓ ఫొటోని షేర్ చేసిన తమన్ భీమ్లానాయక్ బ్యాక్ ఆన్ డ్యూటీ అనే హ్యాష్ ట్యాగ్ తో ర్యాప్ సాంగ్ వచ్చేస్తోంది. బాణాసంచా పేల్చుడానికి సిద్ధంగా వుండండి అంటూ ట్వీట్ చేశాడు. ఫ్యాన్స్ మాత్రం క్లైమాక్స్ ర్యాప్ సాంగ్ ని రిలీజ్ చేయమని తమన్ ని కోరుతుండటం గమనార్హం. ఈ చిత్రానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ డైలాగ్స్ తో పాటు స్క్రీన్ ప్లే అందించారు. సాగర్ కె. చంద్ర డైరెక్ట్ చేసిన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.

# గాలి వారసుడి డెబ్యూ మూవీతో సీనియర్ బ్యూటీ రీఎంట్రీ..!




‘సత్యం’ సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన క్యూట్ హీరోయిన్ జెనీలియా.. సౌత్ ఇండస్ట్రీలో కొన్నాళ్లపాటు స్టార్ గా వెలుగొందింది. అయితే మొదటి హీరో రితేష్ దేశ్ ముఖ్ ను 2013లో ప్రేమ వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరమైంది. తెలుగులో చివరగా ‘నా ఇష్టం’ చిత్రంలో నటించిన జెనీలియా.. పదేళ్ళ తర్వాత తిరిగి సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తోంది.కర్ణాటక మాజీ మంత్రి మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు గాలి కిరీటి హీరోగా లాంచ్ అవుతున్న చిత్రంలో జెనీలియా కీలక పాత్ర పోషిస్తోంది. రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వారాహి చలన చిత్ర బ్యానర్ పై సాయి కొర్రపాటి నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది.డైరెక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా కిరీటి లుక్ ను సంబంధించిన వీడియోను చిత్రం బృందం రిలీజ్ చేసింది. ఇందులో ‘పెళ్లి సందడి’ ఫేమ్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది.తెలుగు కన్నడ భాషల్లో రూపొందుతున్న ఈ మూవీలో జెనిలియా ప్రాధాన్యత ఉన్న రోల్ లో కనిపించనుంది. సీనియర్ హీరోయిన్ తిరిగి సినిమాల్లో నటిస్తుండటంతో ఆమె ఫ్యాన్స్ అంతా ఖుషి అవుతున్నారు.‘బొమ్మరిల్లు’ సినిమాలో హాసినిగా అందరికీ గుర్తుండి పోయిన జెనిలియా.. ‘సాంబ’ ‘సై’ ‘ఢీ’ ‘రెడీ’ ‘ఆరెంజ్’ వంటి చిత్రాల్లో మెప్పించింది. వెంకటేష్ – జూ.ఎన్టీఆర్ – రామ్ చరణ్ – రామ్ – రానా – నితిన్ – మంచు విష్ణు వంటి హీరోల సరసన జెన్నీ హీరోయిన్ గా నటించింది. తెలుగుతో పాటుగా హిందీ తమిళ చిత్రాల్లోనూ అలరించి మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. రితేష్ ని పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంది.అప్పటి నుంచి తన ఇద్దరు కుమారుల ఆలనాపాలనా చూసుకుంటూ ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వనుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి కానీ.. అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఇన్నాళ్లకు గాలి జనార్ధన్ తనయుడి తెరంగేట్రం మూవీతో వెండితెరపైకి రాబోతోంది. మరి జెనీలియా ఈ బైలింగ్విల్ తో సక్సెస్ అందుకుని సెకండ్ ఇన్నింగ్స్ లో అదరగొడుతుందేమో చూడాలి.

# రిలీజ్ వేళ ఆర్ ఆర్ ఆర్‌కు బిగ్ షాక్




దేశ వ్యాప్తంగా అభిమానులు సినీ లవర్స్ ఆర్ ఆర్ ఆర్ మూవీ రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత కొంత కాలంగా కరోనా తో పాటు వివిధ కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వరుసగా వాయిదావడుతూ వస్తోంది. జనవరి 7న సంక్రాంతి బరిలో ఈ మూవీని నిలపాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే ఆ ప్లాన్ ని చివరి నిమిషంలో వాయిదా వేయాల్సి వచ్చింది. ఇద్దరు స్టార్ హీరోలు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలి సారి కలిసి నటించిన సినిమా.. వేరు వేరు ప్రాంతాల స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఇద్దరు యోధులు.. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గోండు బెబ్బులి కొమరం భీంల ఫిక్షనల్ కథగా ఈ చిత్రాన్నితెరకెక్కించడంతో ఈ ప్రాజెక్ట్ పై సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.అంతే కాకుండా అల్లూరి సీతారామ రాజు పాత్రలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించడం.. ఆదివాసీ గోండు వీరుడు కొమరం భీం పాత్రలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించడం. ఈ ఇద్దరు ఈ పాత్రల్లో ఎలా వుంటారా? .. ఏ విధంగా ఫైట్ చేశారా? అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలవుడం.. రీసెంట్ గా విడుదల చేసిన సాంగ్స్.. మూవీ ట్రైలర్ ఊహాలకు మించి వుండటంతో సినిమాపై మరింత హైప్ క్రియేట్ అయింది. ట్రైలర్ లో ఇద్దరు హీరోలు సింహాలై గర్జించిన తీరు రోమాంచితంగా వుండటంతో ఎప్పుడెప్పుడు సినిమా థియేటర్లలోకి వస్తుందా? ఎపక్పుడెప్పుడు చేసేయాలా అనే ఉత్సుకత సినీ అభిమానులో అంత కంతకు పెరిగిపోతోంది.ప్రేక్షకుల్లో రోజు రోజుకీ ఆసక్తి పెరిగిపోతుంటే సినిమాపై రోజుకో వివాదం వెలుగులోకి వస్తోంది. జనవరిలో సినిమా రిలీజ్ కానుందని మేకర్స్ హడావిడి చేస్తున్న సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఓ మహిళ ఆర్ ఆర్ ఆర్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ హైకోర్టులో ఫిర్యాదు చేయడం చర్చనీయావంశగా మారింది. ఇద్దరు ఫ్రీడమ్ ఫైటర్స్ ని కించపరుస్తూ సినిమా తీశారని ఈ చిత్ర విడుదలని నిలిపి వేయాలని కోరుతూ ఏపీ కి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అయితే ఆ వివాదం ముగిసింది అనుకుని మార్చి 25న సినిమా ఎట్టకేలకు థియేటర్లలోకి రాబోతున్న వేళ మరోసారి ఆర్ ఆర్ ఆర్ చుట్టూమరో వివాదం చోటు చేసుకోవడం అభిమానుల్ని కలవరానికి గురిచేస్తోంది.భారీ స్థాయిలో రిలీజ్ కు రెడీ అవుతున్న వేళ ఆర్ ఆర్ ఆర్‌కు మరో షాక్ తగిలింది. ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ఈ సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ నిస్వార్థంగా దేశం కోసం పోరాడిన వీరులని డబ్బు కోసం కించపరిచేలా ఆర్ ఆర్ ఆర్ సినిమా వుందని ఈ సందర్భంగా ఆయన సంచలన ఆరోపణలు చేశారు.అల్లూరి సీతారామరాజు కొమరం భీంల చరిత్రను వక్రీకరిస్తూ రాజమౌళి సినిమా తీశారని అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారి వద్ద పోలీస్ ఆఫీసర్ గా పనిచేశారని అమ్మాయిలతో డ్యాన్స్ చేశారని చూపించారని ఇలాంటి చిత్రాన్ని ముందు చరిత్రకారుల కుటుంబాలకు ముందు చూపించాలని వారి అభ్యంతరాల మేరకు అందుకు సంబంధించిన సన్నివేశాలని తొలగించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను వ్యాపారం కోసం వాడుకుంటున్నారని రాజమౌళి గొప్ప డైరెక్టరే ఆయన చేసిన మగధీర బాహుబలి చిత్రాలకు తప్పుపట్టడం లేదు. సినిమాని సినిమాలాగే చూడాలప్పుడు వాళ్ల పేర్లెందుకు పెట్టారు?

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com